




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 233 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 29 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 233 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 29 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# ఇక అమరావతి అన్‌స్టాపబుల్

- అమరావతి రాజధాని పనులు మే 2న ప్రధాని మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు
- రాజధానికి 34 వేల ఎకరాలిచ్చిన 29 వేల మంది రైతుల త్యాగాలను స్మరించిన సీఎం చంద్రబాబు
- ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలు అమరావతికి రాబోతున్నాయని వెల్లడి.
- రైతులకు అండగా ఉంటామని, కొందరిని దత్తత తీసుకోవాలని విట్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి.



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి ఎలాం టి ఢోకా లేదని, త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక అమరావతి అన్‌స్టాపబుల్ అన్నా రు. తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని, ప్రజలకు మేలు చేసి చూపిస్తానని పేర్కొన్నారు. తనపై అపా రమైన నమ్మకంతో 29 వేల మంది రైతులు దాదాపు 34 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములయ్యేం దుకు రైతులు ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. దివంగత ప్రధాని, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను తాను అందిపుచ్చుకుని, భవిష్యత్తు ఐటీ రంగంలోనే ఉందని ముందుగానే గుర్తించి, దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చానని చంద్రబాబు తెలిపారు. ఆ దూరదృష్టితోనే హైదరాబాద్‌లో కేవలం 14 నెలల్లో హైటెక్ సిటీని నిర్మించామని ఆయన వివరించారు.

ప్రస్తుతం తమ దృష్టి అంతా అమరావతిపైనే కేంద్రీకృతమైందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్వరలోనే అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఇక్కడ 'క్వాంటమ్ వ్యాలీ' ఏర్పాటుకు కూడా పునాది వేస్తున్నామని వెల్లడించారు. "ఒకప్పుడు నేను ఐటీ గురించి మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ప్రస్తావిస్తే, అదేమిటని కొందరు అడుగుతున్నారు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త (ఎంట్రప్రెన్యూర్) తయారు కావాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు.

అమరావతిలో ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని, భవిష్యత్తులో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయాలు కూడా ఇక్కడికి రానున్నాయని చంద్రబాబు వివరించారు. రాజధాని కోసం భూములిచ్చి త్యాగాలు చేసిన 29 వేల మంది రైతులు, రైతు కూలీలకు అండగా నిలవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. రైతులకు మరింత చేయూతనివ్వడంలో భాగంగా, వారిలో కొందరిని

వివరాలు 2లో..

## 2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తి చేస్తాం

- మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలించిన మంత్రులు
- 2026 మార్చి నాటికి హార్బర్ పూర్తి లక్ష్యమని మంత్రి జనార్దన్
- ప్రాజెక్టులో ఇప్పటికే 57 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను 2026 మార్చి నాటికి పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ తెలిపారు. ఈ లక్ష్యంతోనే హార్బర్ నిర్మాణ కాలపరిమితిని రెండోసారి పొడిగించినట్లు ఆయన తెలిపారు. సోమవారం నాడు మచిలీపట్నంలో నిర్మాణంలో ఉన్న ఫిషింగ్ హార్బర్ పనుల పురోగతిని మంత్రులు బీసీ జనార్దన్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందని, సుమారు రూ. 422 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 57 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. అయితే, కొన్ని కీలక పనుల్లో జాప్యం జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను రూ.3500 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీ మౌత్ సమస్య పరిష్కారానికి సాంకేతిక నివేదిక కోసం చెన్నైకి పంపామని, అది 45 రోజుల్లో వస్తుందని, ఆ తర్వాత ఆ పనులు కూడా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ హార్బర్ పూర్తయితే, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని జనార్దన్ పేర్కొన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తూ, స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ సహకారంతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నామని

వివరాలు 2లో..

## తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం.. ఐదుగురు దుర్మరణం



**పెన్ పవర్ డెస్క్:**తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్ కిందకు కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యాటకులను కాపాడటంలో నేను విఫలమయ్యాను.. ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు

- పహల్గామ్ దాడిపై జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ ప్రసంగం
- పర్యాటకులకు భద్రత కల్పించడంలో విఫలమయ్యానని అంగీకారం
- మృతుల కుటుంబాలకు క్షమాపణలు, తీవ్ర పశ్చాత్తాపం వ్యక్తం
- ఈ విషాదాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర హెూదా అడగబోనని స్పష్టీకరణ
- ఉగ్రవాద నిర్మూలనకు ప్రజల మద్దతు అత్యవసరమని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై జరిగిన అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రానికి వచ్చిన అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని అన్నారు. ఈ దాడిలో మరణించిన 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకుని రాష్ట్ర హెూదా కోసం తాను డిమాండ్ చేయబోనని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ దాడిపై చర్చించేందుకు

వివరాలు 2లో..

## ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ, అన్నామలై, స్మృతి ఇరానీ?

- విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏపీలో రాజ్యసభ స్థానం ఖాళీ
- మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగింపు
- ఇంకా ఖరారు కాని కూటమి తరఫున అభ్యర్థి... కొనసాగుతున్న ఉత్కంఠ
- చంద్రబాబు... మందకృష్ణ పేరు సిఫార్సు చేసినట్లు సమాచారం
- ప్రచారంలో అన్నామలై, స్మృతి ఇరానీ పేర్లు కూడా!



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి నామినేషన్ల దాఖలు గడువు సమీపిస్తోంది. అభ్యర్థి ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఈ ఖాళీకి రేపు మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. అధికార ఎన్డీయే కూటమి తరఫున అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.

వివరాలు 2లో..

## పద్మభూషణ్ అవార్డును అందుకున్న బాలకృష్ణ

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్న బాలయ్య
- సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం
- ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ కుటుంబ సభ్యులు



వివరాలు 2లో..

## పాకిస్థాన్ నుంచి 1,000 మందికి పైగా భారతీయులు తిరుగు ప్రయాణం

- పాకిస్థాన్ నుంచి వాఘా ద్వారా స్వదేశానికి 1000 మందికి పైగా భారతీయులు
- గత 6 రోజుల్లో పహల్గామ్ దాడి అనంతరం పరిణామం
- వీసాల రద్దుతో పర్యటనలు అర్ధాంతరంగా ముగింపు
- 800కు పైగా పాకిస్థానీయులు భారత్ నుంచి తిరుగు ప్రయాణం



**పెన్ పవర్ డెస్క్:**పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న భార తీయులు తమ ప్రయాణాలను అర్ధాంతరంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వస్తున్నారు. గత ఆరు రోజుల్లో వెయ్యి మందికి పైగా

వివరాలు 2లో..

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి ఊరట

- లిక్కర్ స్కామ్ లో మిథున్ రెడ్డిపై ఆరోపణలు
- సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి
- కౌంటర్ దాఖలు చేసిన ఏపీ సీఐడీ



వివరాలు 2లో..

## ఏపీలో సమంతకు గుడికట్టిన వీరాభిమాని

- ఏపీలోని బాపట్లలో నటి సమంతకు ఆలయం
- ఆలయంలో సమంత బంగారు రంగు విగ్రహం ఏర్పాటు
- సమంత పుట్టినరోజున గుడి వద్ద కేక్ కటింగ్, అన్నదానం
- సంఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్, మిశ్రమ స్పందనలు




వివరాలు 2లో..

## కోవిడ్ టీకాలు: దీర్ఘకాలిక దుష్ప్రభావాలు లేనట్టే!




**పెన్ పవర్ డెస్క్:**కోవిడ్-19 వ్యాక్సిన్ల వల్ల శరీర జీవక్రియ ఆరోగ్యంపై ఎటువంటి ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలు ఉండవని ఆస్ట్రేలియాలో జరిపిన ఒక అధ్యయనం స్పష్టం చేసింది. వ్యాక్సిన్ల వల్ల దీర్ఘకాలంలో దుష్ప్రభావాలు కలుగుతాయే మోనన్న ఆందోళనలను ఈ పరిశోధన ఫలితాలు తొలగిస్తున్నాయి. ఆస్ట్రేలియాలోని మర్డోక్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 33 మందిని 480 రోజుల

వివరాలు 2లో..

- కోవిడ్-19 వ్యాక్సిన్లు జీవక్రియ ఆరోగ్యంపై ఎటువంటి దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం చూపవు
- ఆస్ట్రేలియాలోని మర్డోక్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనంలో ఈ విషయం వెల్లడి
- వ్యాక్సిన్ తీసుకున్న వారిలో కీలక ఆరోగ్య సూచికల్లో కనిపించని ముఖ్యమైన మార్పులు
- వ్యాక్సిన్ల భద్రతపై ఈ అధ్యయనం మరింత భరోసా ఇస్తుందని తెలిపిన పరిశోధకులు

## భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం

- భారత్-ఫ్రాన్స్ మధ్య రూ.63,000 కోట్ల విలువైన రక్షణ ఒప్పందం
- భారత నౌకాదళం కోసం 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలు
- స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి కార్యకలాపాలు
- 37 నుంచి 65 నెలల్లో విమానాల డెలివరీ పూర్తి



**పెన్ పవర్ డెస్క్:**భారత నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ (Rafale Marine) యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఇరు దేశాల మధ్య సోమవారం మెగా ఒప్పందం కుదిరింది. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ ప్రతినిధులు సంతకాలు చేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కేసీఆర్ లో మార్పు వచ్చిందా?

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ లో ఓటమి తర్వాత ఏదైనా మార్పు వచ్చి ఉండవచ్చునేమోనని అందరూ భావించారు. ఇకనైనా అందరిని కలుపుకుని వెళుతూ అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఆయన ముందుకు వెళతారని భావించారు. కానీ నిన్న జరిగిన సభ తీరు చూసిన వారికి ఎవరికైనా ఓటమి తర్వాత కూడా కేసీఆర్ లో ఇసుమంత మార్పు రాలేదని స్పష్టంగా తెలుస్తుంది. సిల్వర్ జూబ్లీ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ జరుపుకుంటుంటే కనీసం పార్టీ కార్యాలయానికి రావాలన్న స్పృహ కూడా కేసీఆర్ లో కనిపించలేదు. తాను పెట్టిన పార్టీ ఇరవై ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేసీఆర్ స్వయంగా వచ్చి పార్టీ కార్యాలంలో జెండా ఎగురవేస్తారనుకున్నా, ఆ బాధ్యతను తన కుమారుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అప్పగించారు.

**లక్షలాది మంది నిరీక్షిస్తున్నా...**

ఇక ఎల్కతుర్తిలో జరిగిన సభకు కేసీఆర్ ఆరున్నర గంటలకు కానీ చేరుకోలేదు. వరంగల్ లో లక్షలాది మంది కార్యకర్తలు, నేతలు వచ్చి నిరీక్షిస్తుంటే ముందుగా వచ్చి కార్యకర్తలను పలుకరించాలన్న ధ్యాస ఆయనకు లేకుండా పోయిందన్న విమర్శలు వినపడుతున్నాయి. ఎన్నికలలో ఓటమి తర్వాత ఎక్కువగా ఫామ్ హౌస్ కే పరిమితమయిన కేసీఆర్ బయటకు రావడమే మానుకున్నారు. అదేమంటే ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలి కదా? అని ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటు అన్యాయంగా కేసులు పెడితే సహించబోమని అన్న కేసీఆర్ నాడు ధర్నా చౌక్ లో కూడా ఆందోళనలు చేయకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసింది నిజం కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు.

**కాంగ్రెస్ పైనే...**

తాను ఉన్నప్పుడు తెలంగాణ బంగారంలా ఉండేదని, ఇప్పుడు పూర్తిగా దానిని మట్టిమయం చేశారని ఆరోపణలు కాంగ్రెస్ పైన చేశారు. అంతవరకూ బాగానే ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అసలు ఏమీ అమలు చేయలేదని చెప్పడం ఏంటని హస్తం పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర సమయంలోనే ఇచ్చిన హామీల్లో చాలా వరకూ పూర్తి చేశామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. దీంతో పాటు కేసీఆర్ మునుపటిలాగా ప్రసంగంలో పస తగ్గినట్లే కనిపించింది. పంచ్ లు లేవు.. ఏదో నలభై నిమిషాలు మాట్లాడి అలా వెళ్లిపోయారు తప్పించి కొత్తగా కేసీఆర్ చెప్పిందేమీ లేదని సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. ఇంతోటి దానికి సిల్వర్ జూబ్లీ వేడుకల పేరిట ఇంత స్థాయిలో ఏర్పాట్లు చేస్తే ఉస్సూరుమనిపించి వెళ్లారని సభకు వచ్చిన కార్యకర్తలే అనుకోవడం వాస్తవమని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**సభ జరిగిన తీరు...**

నిన్నసభ జరిగిన తీరు.. ముందు.. తర్వాత పరిశీలిస్తే కేసీఆర్ లో ఎలాంటి మార్పు రాలేదని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఓపిక లేదని, ఇన్ని లక్షలమంది సభకు వచ్చినా ఆయన సమయానికి రాకపోవడమే కాకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా స్క్రిప్ట్ చూసి చదవడంపై కూడా సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయవచ్చు. అది రాజకీయాల్లో సహజమే. కానీ సొంత పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నాన్ని కేసీఆర్ చేయలేకపోయారంటున్నారు. ఆయనకు ఇంత పెద్ద సభ జరిగినా రావడానికి తీరిక, సమయం లేకపోతే, రేపు సచివాలయానికి వస్తారన్న గ్యారంటీ ఏంటని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.

# పాకిస్థాన్ నుంచి 1,000 మందికి పైగా భారతీయులు తిరుగు ప్రయాణం

- మొదటి పేజీ తరువాయి

భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా భారతదేశానికి చేరుకున్నారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీసాలు రద్దు కావడంతోనే వారు తమ పర్యటనలను కుదించుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత నెలకొన్న పరిస్థితుల కారణంగా, పాకిస్థాన్‌లో ఉన్న భారతీయుల వీసాలపై ప్రభావం పడింది. దీనితో అక్కడ వివిధ పనులపై వెళ్లిన వారు, యాత్రికులు తమ పర్యటనలను మధ్యలోనే ముగించుకుని వెనక్కి వస్తున్నారు. గత ఆరు రోజుల వ్యవధిలో 1,000 మందికి పైగా భారత పౌరులు వాఘా సరిహద్దు చెక్‌పోస్ట్ ద్వారా స్వదేశానికి తిరిగి వచ్చినట్లు ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు. ఇదే సమయంలో, భారతదేశంలో ఉన్న పాకిస్థానీయులు కూడా తమ దేశానికి తిరిగి వెళుతున్నారు. గత ఆరు రోజుల్లో 800 మందికి పైగా పాకిస్థానీ పౌరులు వాఘా మార్గం ద్వారా స్వదేశానికి చేరుకున్నారని సదరు అధికారి వివరించారు. ఒక్క ఆదివారం రోజే 115 మంది భారతీయులు పాకిస్థాన్ నుంచి రాగా, 236 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ పరిణామాల మధ్య ఇరు దేశాలకు చెందిన దీర్ఘకాలిక వీసాలు కలిగిన

వారు స్వదేశాలకు తిరిగి వెళ్లే విషయంలో కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నట్లు కూడా అధికారి తెలిపారు. ఇరు దేశాల మధ్య రాకపోకలపై ప్రస్తుత ఆంక్షలు లేదా నిబంధనల మార్పులు వీరి ప్రయాణాలకు ఆటంకం కలిగిస్తోందని సమాచారం. సరిహద్దుల వద్ద ప్రయాణికుల రద్దీ పెరగడంతో పాటు, వీసా సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతున్నాయని సమాచారం.

## ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ,
# అన్నామలై, స్మృతి ఇరానీ?

- మొదటి పేజీ తరువాయి

ఈ స్థానం బీజేపీ కోటా కింద భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తూ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేరును ఈ రాజ్యసభ స్థానానికి చంద్రబాబు సిఫార్సు చేసినట్లు సమాచారం. ఈ స్థానం కోసం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు కూటమి తరఫున ఎవరు నామినేషన్ దాఖలు చేస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ రాజ్యసభ స్థానానికి రెండేళ్ల పదవీకాలం ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ఇక అమరావతి అన్‌స్టాపబుల్

- మొదటి పేజీ తరువాయి

దత్తత తీసుకుని సహకరించాలని తాను విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ జి. విశ్వనాథన్‌ను కోరినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అమరావతి విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

## 2026 మార్చి నాటికి బందరు ఫిషింగ్
# హార్బర్ పనులను పూర్తి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని హోం మంత్రి అనిత అన్నారు. రాజధాని అమరావతి కోసం కోసం మహిళలు ఎన్నో పోరాటాలు చేశారని, గత ప్రభుత్వ హయాంలో వారిపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆమె విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ రాక ఒక శుభపరిణామమని ఆమె వ్యాఖ్యానించారు. అమరావతి పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి అనిత కోరారు.

## పద్మభూషణ్ అవార్డును
# అందుకున్న బాలకృష్ణ

**పెన్ పవర్ డెస్క్:**2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. నేడు సోమవారం (ఏప్రిల్ 28న) పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్?లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులకు ఈ ప్రతిష్టాత్మక అవార్డులని అందించింది కేంద్రం. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్' పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. కళారంగంలో, సామాజిక సేవలకు గాను బాలకృష్ణకు పద్మభూషణ్ పుసరస్కారం వరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. ఐదు దశాబ్దాలపైబడి తెలుగు చలనచిత్ర సీమలో వెండితెరపై విభిన్న పాత్రలు పోషించాడు బాలకృష్ణ. ఆయన సినీ కెరీర్‌లో, 110 చిత్రాలలో, ఆయన తన అసాధారణ నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. అంతేకాకుండా హిందూపురం శాసన సభ్యుడిగా, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ గా ఎన్నో సేవలందిస్తున్నారు. 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 25న పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మొత్తంగా 139 మందికి ఈ అవార్డులు వరించాయి. అందులో 113 పద్మశ్రీ, 19 పద్మభూషణ్, ఏడు పద్మవిభూషణ్ పురస్కారాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మభూషణ్ అవార్డు బాలకృష్ణకు దక్కింది. సినీ విభాగంలో మరికొంత మందికి:టాలీవుడ్ వెటరన్ హీరోయిన్ శోభన కి కూడా పద్మభూషణ్ అవార్డు లభించింది. నటి శోభన హీరోయిన్?గా మాత్రమే కాకుండా భరతనాట్యం డ్యాన్సర్?గా పలు ప్రదర్శనలు ఇచ్చింది. తమిళ్ హీరో అజిత్ కుమార్?కి పద్మభూషణ్ అవార్డు వరించింది. కర్ణాటక నుంచి కేజీయఫ్ మూవీ ఫేమ్ నటుడు, రైటర్ అనంత్ నాగ్?కి పద్మభూషణ్ అవార్డు లభించింది. ఇక బాలీవుడ్ నుంచి అరజిత్ సింగ్ (పద్మశ్రీ), శేఖర్ కపూర్ (పద్మభూషణ్) తదితరులకి అవార్డులు లభించింది.

## భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ
# విమానాలకు ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె. స్వామినాథన్ కూడా పాల్గొన్నారు. ప్రభుత్వం-ప్రభుత్వం మధ్య (G2G) కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, భారత నౌకాదళానికి 22 సింగిల్ సీట్ రఫేల్-ఎం జెట్స్, నాలుగు ట్విన్ సీట్ శిక్షణ విమానాలు అందనున్నాయి. ఈ యుద్ధ విమానాలు ప్రధానంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్ పై నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. కొద్ది రోజుల క్రితమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (CCS) ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఒప్పందంలో భాగంగా విమానాలతో పాటు కొన్ని రకాల ఆయుధాలు, సిమ్యులేటర్లు, సిబ్బందికి శిక్షణ, ఐదేళ్ల పాటు పనితీరు ఆధారిత లాజిస్టిక్స్ సహకారం కూడా ఫ్రాన్స్ అందించనుంది. ఒప్పందం విలువలో ప్రాథమికంగా 15 శాతం మొత్తాన్ని భారత్ చెల్లించనుంది. మొత్తం 26 విమానాల డెలివరీ ప్రక్రియ 37 నెలల నుంచి 65 నెలల మధ్య పూర్తవుతుందని, 2031 నాటికి అన్ని జెట్స్ నౌకాదళానికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. సముద్ర లక్ష్యాలపై దాడులు, వాయు రక్షణ, నిఘా వంటి బహుళ ప్రయోజనకరమైన ఈ 4.5వ తరం రఫేల్ యుద్ధ విమానాలు అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాయి. ఈ జెట్స్‌లో 70 కిలోమీటర్ల పరిధి గల ఎక్సోసెట్ ఏఎం39 యాంటీ-షిప్ మిస్సైళ్లు, 300 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్కాల్ప్ గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, 120-150 కిలోమీటర్ల పరిధిలో శత్రు విమానాలను ఎదుర్కోగల అత్యాధునిక మెటియోర్ ఎయిర్ టు ఎయిర్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. 2022లో నౌకాదళం నిర్వహించిన విస్తృత స్థాయి పరీక్షల్లో అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్ కన్నా ఫ్రెంచ్ రఫేల్-ఎం మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇప్పటికే భారత వైమానిక దళం (IAF) 36 రఫేల్ జెట్స్‌ను వినియోగిస్తుండటంతో లాజిస్టిక్స్, విడిభాగాలు, నిర్వహణలో సౌలభ్యం కూడా రఫేల్-ఎం ఎంపికకు కలిసొచ్చింది. ప్రస్తుతం నౌకాదళం వద్ద రష్యా నుంచి 2009 తర్వాత కొనుగోలు చేసిన 45 మిగ్-29కె యుద్ధ విమానాల్లో సుమారు 40 మాత్రమే ఉన్నాయి. ఇవి ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి పనిచేస్తున్నాయి. అయితే, మిగ్-29కె విమానాలు తరచూ నిర్వహణ సమస్యలు, సేవల లభ్యత లోపాలతో ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపు, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ట్విన్ ఇంజిన్ డెక్ బేస్డ్ ఫైటర్ (TEDBF) పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో దశాబ్దం పట్టే అవకాశం ఉండటంతో, మధ్యంతర చర్యగా ఈ 26 రఫేల్-ఎం జెట్స్ కొనుగోలు చేయాలని నౌకాదళం నిర్ణయించింది. ఈ కొత్త యుద్ధ విమానాల చేరికతో హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళ పటిష్టత మరింత పెరగనుంది.

## పర్యాటకులను కాపాడటంలో
# నేను విఫలమయ్యాను..

- మొదటి పేజీ తరువాయి

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ "గతంలో ఇలాంటి దాడులు చూశాం. కానీ, పహల్గామ్‌లోని బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి జరగడం గత 21 ఏళ్లలో ఇదే మొదటిసారి. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణ చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాపై ఉంది. ఆ పని నేను చేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరువయ్యాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా వారిని కాపాడలేకపోయానని ఆయన అంగీకరించారు. రాష్ట్ర హోదా అంశంపై మాట్లాడుతూ, "పహల్గామ్ ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకుని నేను రాష్ట్ర హోదాను డిమాండ్ చేయాలి? నా రాజకీయాలు అంత చౌకబారువి కావు. మేము గతంలో రాష్ట్ర హోదా అడిగాం. భవిష్యత్తులో కూడా అడుగుతాం. కానీ, 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఈ సమయంలో, దానిని కారణంగా చూపి రాష్ట్ర హోదా ఇవ్వండని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు" అని ఒమర్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని జాతి తీవ్ర వేదనలో ఉన్నప్పుడు కాకుండా, మరో సందర్భంలో లేవనెత్తుతానని ఆయన తెలిపారు.

ఉగ్రవాదంపై పోరులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఒమర్ అబ్దుల్లా నొక్కి చెప్పారు. "ప్రజలు మాకు మద్దతు ఇస్తేనే మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం. కానీ దాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే మాకు ప్రజల మద్దతు కచ్చితంగా అవసరం. ఈ ఉద్యమానికి హాని కలిగించేలా ఎవరూ మాట్లాడకూడదు, ప్రవర్తించకూడదు" అని ఆయన అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

# కోవిడ్ టీకాలు: దీర్ఘకాలిక దుష్ప్రభావాలు లేనట్టే!

- మొదటి పేజీ తరువాయి

పాటు నిశితంగా పరిశీలించారు. వారి శరీరాల్లోని 167 జీవక్రియ మార్కర్లను 28 వేర్వేరు సమయాల్లో పరీక్షించారు. ఈ పరిశీలనలో వ్యాక్సిన్‌ల కారణంగా ఇన్‌ఫ్లమేషన్ సూచికలు, గుండె జబ్బుల ప్రమాద కారకాలు, శక్తి జీవక్రియకు సంబంధించిన అణువులు వంటి కీలక ఆరోగ్య అంశాలపై ఎటువంటి అర్థవంతమైన ప్రభావం కనిపించలేదని తేలింది.

"కోవిడ్-19 వ్యాక్సిన్‌లు సురక్షితమైనవని, అవి గణనీయమైన జీవక్రియ మార్పులకు కారణం కావని ఈ వాస్తవ ప్రపంచ అధ్యయనం చూపుతోంది. మా ఫలితాలు వ్యాక్సిన్‌లపై ఉన్న అపోహలను, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి, టీకాలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడానికి సహాయపడతాయి," అని అధ్యయన ప్రధాన రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ రూయ్ లెంగ్ లూ తెలిపారు. 'జర్నల్ ఆఫ్ మాలిక్యులర్ మెడిసిన్'లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, వ్యాక్సిన్ తీసుకున్న వారిని, అసలు కోవిడ్ సోకని వారితో (కంట్రోల్ గ్రూప్), అలాగే తేలికపాటి కోవిడ్ ఇన్ఫెక్షన్ వచ్చిన వారితో పోల్చి చూశారు. వ్యాక్సిన్ తీసుకున్న వారి జీవక్రియ ప్రొఫైల్స్, కంట్రోల్ గ్రూప్‌తో చాలా దగ్గరగా సరిపోలాయని, దీన్నిబట్టి టీకాలు శరీరంలో పెద్ద జీవసంబంధ మార్పులను ప్రేరేపించవని స్పష్టమైందని అధ్యయనం పేర్కొంది. మూడవ డోస్ తర్వాత ఇన్‌ఫ్లమేషన్‌కు సంబంధించిన 'కీమోకైన్ ఐపీ10' మార్కర్‌లో స్వల్పమైన, తాత్కాలిక పెరుగుదల కనిపించినప్పటికీ, అది సాధారణ పరిధిలోనే ఉందని, తదుపరి డోస్‌కు ముందే సాధారణ స్థితికి చేరుకుందని పరిశోధకులు గుర్తించారు. అయితే, తేలికపాటి కోవిడ్ ఇన్ఫెక్షన్లు కూడా వ్యాక్సిన్‌ల కంటే ఎక్కువ స్పష్టమైన జీవక్రియ మార్పులకు కారణమవుతున్నాయని రూయ్ లెంగ్ లూ వివరించారు. ఎన్ని డోసులు తీసుకున్నా, కోవిడ్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే జీవసంబంధ మార్పులు వ్యాక్సిన్ల వల్ల కలగవని ఆమె నొక్కి చెప్పారు. ఈ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, మరింత విస్తృతమైన, విభిన్న సమూహాలతో మరిన్ని పరిశోధనలు అవసరమని బృందం అభిప్రాయపడింది.

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి ఊరట

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ హయాంలో చోటుచేసుకు న్న లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి స్వల్ప ఊరట లభించింది. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కొనసాగుతుందని తెలిపింది.

సుప్రీంకోర్టులో ఏపీ సీఐడీ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో ఆ కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మిథున్ రెడ్డి తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## ఏపీలో సమంతకు
# గుడికట్టిన వీరాభిమాని

**పెన్ పవర్ డెస్క్:**సినీ తారలపై అభిమానాన్ని చాటుకోవ డంలో ఒక్కొక్కరిది ఒక్కో శైలి. కొందరు కటౌట్లు, పాలాభిషేకాలతో తమ ప్రేమను చాటుకుంటే, మరికొందరు సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాకు చెందిన సందీప్ అనే అభిమాని తన ఆరాధ్య నటి సమంతపై ఉన్న ప్రేమను వినూత్నంగా ప్రదర్శించారు. ఏకంగా ఆమెకు ఓ ఆలయాన్ని నిర్మించి, అందులో సమంత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వివరాల్లోకి వెళితే, బాపట్లకు చెందిన ఈ వీరాభిమాని, నటి సమంతకు ఒక చిన్న ఆలయాన్ని నిర్మించారు. అందులో బంగారు రంగులో ఉన్న సమంత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం (ఏప్రిల్ 28) సమంత పుట్టినరోజు సందర్భంగా ఈ ఆలయం వద్ద ఆయన ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. సమంత విగ్రహం ముందు కేక్ కట్ చేసి, తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన కొందరికి అన్నదానం కూడా చేశారు. ఈ అభిమాని సమంతకు గుడి కట్టడం, పుట్టినరోజున కేక్ కట్ చేసి, అన్నదానం చేయడం వంటి దృశ్యాలతో కూడిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలో ఉంది (వైరల్ అవుతోంది). ఈ వీడియోపై నెటిజన్లు, సమంత అభిమానులు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు అభిమాని చేసిన పనిని, నటిపై ఆయనకున్న ప్రేమను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇలాంటి అతి ఆరాధన అవసరమా అని ప్రశ్నిస్తూ, విమర్శలు చేస్తున్నారు. గతంలో తమిళనాడులో నటీమణులు కుష్బూ, నయనతార, హన్సిక వంటి వారికి కూడా కొందరు అభిమానులు గుడులు కట్టిన సందర్భాలున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో సమంతకు అభిమాని గుడి కట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం నటిగా విరామం తీసుకున్న సమంత, నిర్మాతగా వ్యవహరిస్తున్న ఓ సినిమాతో త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆమె త్వరలోనే ఓ భారీ చిత్రంతో నటిగా రీఎంట్రీ ఇవ్వనుందనే ప్రచారం కూడా జరుగుతోంది.



# 'రేషన్' మాఫియా!

## పట్టుబడినా.. ఆగని దందా

పీసీపల్లి లో ప్రత్యేక సామ్రాజ్యం

రేషన్ బియ్యం డాన్ కోసం కొంచెం కూడా పట్టించుకోని అధికారులు

చేసేది తప్పు అని చెప్పిన ఆగని దందా

ఎమ్మెల్యే మాటను లెక్కచేయని వైనం..!

**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 28**

రేషన్ బియ్యంతో ఇతర ప్రాంతాలకు వెళ్తున్న లారీ ఒకటి ఇటీవల పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో ఒకవైపు సివిల్ సప్లై అధికారులు, మరోవైపు పోలీసులు రెండు కేసులు నమోదు చేసినట్లు సమాచారం? అయితే ఇందులో ట్విస్ట్ ఏమిటంటే కేసులోని ముద్దాయి పై చర్యలు తీసుకోకపోవడం పై సివిల్ సప్లై అధికారుల అండదండలు లభిస్తున్నాయనే ఆరోపణలు బహిరంగంగానే వినిపి స్తున్నాయి..బియ్యం దొంగలు కోసం ప్రయత్నం జరగకపోవడంతో నిందితులు ఏం చక్కా అదే దారిలో తిరిగి వ్యాపారం నడిపిస్తున్నట్లుగా తెలుస్తుంది.. కేసులోని మొదటి ముద్దాయి బియ్యం వ్యాపారంలో పేరు మోసిన డాన్ అన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కనిగిరి లో అతని సామ్రాజ్యం పెద్దగానే విస్తరించుకున్నట్లుగా తెలుస్తుంది. ఇటీవల కొత్తోళ్ళు కూడా ఈ పాత డాన్ తో సంప్రదింపులు జరిపి షాపులకు రేషన్ బియ్యం దిగిన మొదటి రోజు మొదలు నెలాఖరు వరకు అతని దందాకు తిరుగు లేకుండా చేశారు. ఆ కొత్తోళ్ళు ని కూడా మోసం చేశాడని వార్తలు దండిగా వచ్చాయి. బియ్యం వ్యాపారం చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎమ్మెల్యే కూడా పాతోడిని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాటకు నక్కినట్లు నక్కి మరలా ఎమ్మెల్యే మాటను కూడా లెక్కచేయకుండా తనదైనశైలిలో వ్యవహారం దందా సాగిస్తున్నాడని చర్చించుకుంటున్నారు. దాదాపు కొన్ని సంవత్సరాలుగా ఇదే వ్యాపారంపై అతని కార్యకలాపాలు నడుస్తున్నప్పటికీ ఇప్పటికే పోలీస్ స్టేషన్లో అతనిపై కేసు నమోదు కావడం బియ్యం కొనుగోళ్ల సామ్రాజ్యంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో అతని అనుచర వర్గం పెద్ద మొత్తంలో కనిపిస్తున్నారు... స్టాక్ దిగటం ఆలస్యం డీలర్ల తో డీల్ కుదుర్చుకోని కొనుగోళ్ల పనిలో నిమగ్నమవుతున్నారు. ఎవరైనా బియ్యం ఎక్కడికి అని అడిగితే అమ్మకానికి అంటున్నారు.. ఎవరికి అని ప్రశ్నిస్తే పాతోడి పేరు చెబుతున్నారు. ఈ విధంగా ప్రత్యేకంగా ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి కనిగిరి నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో బియ్యం కొనుగోళ్ల పర్వం సాగిస్తున్నారు . ఇటీవల ట్రాక్టర్ ట్రక్కు బియ్యంతో పట్టుబడితే ఇప్పటివరకు అతని పై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు. అప్పుడు చర్యలు తీసుకోని ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండబోదని చర్చించుకుంటున్నారు.

# పెన్ పవర్ ప్రకాశం




## అధ్యక్షా... ఆశలన్నీ ఆవిరాయే

- ఉద్యోగుల సమస్యల ఊసే ఎత్తని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర నేత

- పెన్షనర్ల సమస్యల పైనే దృష్టి - రెవిన్యూ ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 28**

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన, బలమైన సంఘం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అనేది కాదనలేని వాస్తవం. ఈ సంఘంలో రాష్ట్ర నాయకత్వం హోదా అంటే క్యాబినెట్ హోదాతో సరితూగ గల ఒక బాధ్యత అని భావన. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో గద్దెనెక్కిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కు ఒక ప్రత్యేక గౌరవాన్ని,గుర్తింపును ఇస్తాయి. అందుకు కారణం కీలకమైన పరిపాలన వ్యవస్థ అంతా రెవెన్యూ శాఖ పరిధిలోనే జరగాలి కావున సదరు ఉద్యోగులకు ఆ ఉద్యోగుల సంఘానికి అంత విలువ ప్రభుత్వాలు ఇస్తాయి. ఆ కోవలోనే రెవెన్యూశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏ ప్రభుత్వం అయిన తొలి ప్రాధాన్యత ఇస్తాయనడంలో సందేహం లేదు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లోపించినట్లు తెలుస్తోంది. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర నాయకత్వం పోరాట పటిమ ను ప్రదర్శించడం లేదని, ఉద్యోగులలో నెలకొన్న నిస్పృహ పై భరోసా కల్పించే చర్యలు చేపట్టకపోవడం పట్ల రెవెన్యూ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల రాష్ట్ర అధ్యక్షులు ఒంగోలు పర్యటనకు వచ్చిన సందర్భంగా రెవిన్యూ ఉద్యోగుల్లో ఆశలు చిగురించాయి. పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీలు సాధించి వాటిని ప్రకటిస్తారన్న ఆశలన్నీ అడియాసలు చేస్తూ పెన్షనర్ల సమస్యల పై ప్రెస్ మీట్ పెట్టి సరిపుచ్చడం పై రెవెన్యూ ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న తీవ్ర పని ఒత్తిడి ని తగ్గించేలా, పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా సంఘం ద్వారా చేసిన కృషిని ప్రభుత్వ స్పందన ను ఎక్కడ రాష్ట్ర నేత ప్రస్తావించకపోవడం ఏంటని పలువురు ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు.ఏపీ జేఏసీ అమరావతి పేరుతో సంఘ నిర్మాణం చేసి కేవలం పెన్షన్ దారుల సమస్యలను పెన్షన్ దారులకు ఉన్న ఇబ్బందులను వారి అంశాలపై మాత్రమే మీడియాతో మాట్లాడి జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడక పోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేసిందని కొందరు తహశీల్దార్లు మాట్లాడుకుంటున్నారు. పెన్షన్ దారుల సమస్యలకు ఉన్న ప్రాధాన్యత ఉద్యోగుల సమస్యల పై లేకపోవడం ఏంటని ఉద్యోగులు పెదవివిరూస్తున్నారు. ఇటీవల కాలంలో రెవిన్యూ ఉద్యోగులు పదోన్నతులకు,బదిలీలకు సంబంధించిన దస్త్రాలే ఇందుకు నిదర్శనం. కేవలం పెన్షన్ దారులకే పరిమితమై సభలలో మాట్లాడితే రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలనేది కూడా ఉద్యోగుల్లో చర్చ నడుస్తుంది. రాష్ట్ర నాయకత్వాన్ని బట్టి జిల్లా నాయకత్వం ఉంటుంది. రాష్ట్రంలో రెవెన్యూ శాఖ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రభుత్వ మన్ననలు పొందాలని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది తప్ప పని ఒత్తిడితో మగ్గుతున్న రెవిన్యూ ఉద్యోగులకు రాష్ట్ర సంఘం బాసటగాలేదని కొందరు ఉద్యోగుల భావన. అన్ని క్యాడర్ లలో సీనియరిటి జాబితా తయారు చేసి ప్రమోషన్లు కల్పించే విషయం గురించి ఉసే లేదని,సస్పెండ్ అయిన రెవెన్యూ ఉద్యోగుల పోస్టింగులు ఇప్పించే చర్చ జరగనే లేదని వారి యొక్క సమస్యను పరిష్కరించాల్సిన రెవెన్యూ రాష్ట్ర నాయకత్వం ఆ వైపు అడుగులు వేసిన దాఖలాలు లేదనే చర్చ ఉద్యోగుల్లో నడుస్తుంది. బాధ్యత కలిగిన, గుర్తింపు కలిగిన రాష్ట్ర సంఘానికి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంత ఉన్నదో.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కూడా అంతే ఉండాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 28**

నియోజక వర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సృజనాత్మకంగా ఆలోచించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా నియోజక వర్గ స్థాయి విజన్ ప్లాన్ ను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం ఒంగోలులోని ఎన్జిఓ హోమ్ లో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా నియోజక వర్గాల విజన్ డాక్యుమెంట్ రూపకల్పన, ముఖ్య నిర్దేశిత లక్ష్యాలపై ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు సంబంధించి ఏర్పాటుచేసిన వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్ ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నియోజక వర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ ను తయారు చేయుటకు అవసరమైన శిక్షణ ఇచ్చుటకు ఈ రోజు వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఒక నియోజకవర్గం లో రానున్న సంవత్సరాల కాలంలో ఏ సెక్టార్ లో అభివృద్ధి, వృద్ధి రేటు ఎలా ఉంటుంది, వాటిని ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై నియోజక వర్గాల వారీగా యాక్షన్ ప్లాన్ ను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పది సూత్రాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకుని అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలతో పాటు ప్రైమరీ, సెకండరీ, సర్వీస్ తదితర వివిధ సెక్టార్ల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నియోజక వర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సృజనాత్మకంగా ఆలోచించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా నియోజక వర్గ స్థాయి ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వర్క్ షాప్ లో ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల సిపిఓలు వెంకటేశ్వర రావు, రఘురామయ్య, ప్లానింగ్ డిపార్ట్మెంట్ సలహాదారు సీతాపతి, రెండు జిల్లాలకు చెందిన నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, సివిఎపి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 28**

కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులలో అర్హులను గుర్తించి ఆరు నెలల్లో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు కానీ రేషన్ కార్డుల ప్రక్రియ నత్త నడకగా సాగగా లబ్ధిదారులకు అందలేదని పలువురు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము అధికారంలోకి రావడంతో రేషన్ కార్డులు లేని ప్రజల్లో ఆశలు చిగురించాయి. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వము కొత్త రేషన్ కార్డులు జారీ తో పాటు చేర్పులు మార్పులకు అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. ఎందువలనో రేషన్ కార్డుల దరఖాస్తుల ద్వారా లబ్ధిదారులను గుర్తించడంలో జాప్యం జరగడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరియు విద్య, వైద్య సేవలు వినియోగించుకోవాలంటే ఇబ్బంది పడుతున్నామని పలువురు తెలిపారు. ప్రజలు రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రం సచివాలయల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మీసేవ కేంద్రము, సచివాలయము సిబ్బంది ఇంకా సైటు ఓపెన్ కాలేదని, ప్రభుత్వము సైట్ ఓపెన్ చేసిన వెంటనే తెలియపరుస్తామని చెప్తున్నారని ప్రజలు అంటున్నారు. రేషన్ కార్డులకు ప్రభుత్వము ప్రామాణికం గా పరిగణించడంతో ప్రజలు రేషన్ కార్డులు కోరుతూ రెవిన్యూ సదస్సులలో అర్జీలు అందజేశారు. రెండు సంవత్సరాల నుండి రేషన్ కార్డుల మార్పులు చేర్పులకు అవకాశం కల్పించకపోవడంతో అనేకమంది ఇబ్బంది పడుతున్నారు ఉమ్మడి కుటుంబంలో ఉండి పెండిండ్లు అయి ఇప్పుడు కుటుంబంలో విడిపోయి అటువంటివారు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులను సంప్రదిస్తే త్వరలోనే ప్రభుత్వం నుండి దరఖాస్తుల స్వీకరణకు ఆదేశాలు వస్తాయని అంటున్నారు గానీ ఇంతవరకు రేషన్ కార్డులపై సందిగ్ధం అలాగే కొనసాగుతుంది కనుక ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రేషన్ కార్డుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 28**

గిద్దలూరు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభించారు ఈ వేసవి శిక్షణ తరగతుల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కావడి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో సమయం వృధా చేసుకోకుండా గ్రంధాలయాలకువెళ్ళిన గ్రంథ పఠనం ద్వారా విజ్ఞానం పెంచుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రంథాలయంలో ఉన్న మ్యాగజైన్లు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ వేసవి శిక్షణ మొదటి రోజు కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు గంజి వీరయ్య విశ్రాంత ఉపాధ్యాయులు బీరం రామిరెడ్డి ఉప విద్యాశాఖ అధికారి కాశీశ్వర్ రావు హిందీ పండిట్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మే 25న హనుమాన్ శోభాయాత్ర

**– కరపత్రం, క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 28**

సమాజం హితం కోసం విశ్వహిందూ పరిషత్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అనుసరణీయమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే దామచర్ల కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మే 25న నిర్వహించనున్న హనుమాన్ శోభాయాత్ర కరపత్రం, క్యూఆర్ కోడ్ ను ఒంగోలు శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ సేవా, సురక్ష, సంస్కార్ లను సమాజానికి అందిస్తూ దేశభక్తిని ప్రతి ఒక్కరిలో నిలపడానికి పలు విధాలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడినారు. ప్రతి ఒక్కరూ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనుటకు క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. దామచర్ల జనార్దన్ రావు క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి తమ పేరుని తొలిగా నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి ఇనమనమెల్లూరి సీతారామయ్య, బజరంగ్దళ్ విభాగ్ కార్యదర్శి యక్కిటీల పిచ్చయ్య చౌదరి, ఒంగోలు జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, త్రిపుర భైరవేశ్వరానంద స్వామి, ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం, మఠంపల్లి దుర్గాఆదిశేషు, అంకిరెడ్డి, రాజేష్ వర్మ, వెన్నెల సుబ్బారావు, సుదర్శన్, రామకోటి రెడ్డి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**– మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 28**

ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు తమ ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, కొండపి నియోజకవర్గ వైద్య అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐపీ విభాగంలో మేల్ వార్డు, ఫీ మేల్ వార్డు, స్టోర్ రూమ్ లకు సంబంధించి పలు మార్పులపై చర్చించారు. ఒంగోలు రిమ్స్ లో పెయింటింగ్ పనులపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు, పరికరాలు ఏర్పాటు చేస్తాం అన్నారు. అధికారులు, వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి మంచి పేరు తీసుకురావాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక వైద్య శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, పేదల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరిస్తుందని మంత్రి తెలిపారు.

# ఆద్యంతం ఆలోచింపచేసిన కవనవిజయం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 28**

చీరాల కళాంజలి వారి ఆధ్వర్యంలో జాతీయ నాటకోత్సవాల ప్రదర్శనల ఏర్పాటులో భాగంగా కల్పనాకర్త స్వర్గీయ డా.నాగభైరవ కోటేశ్వరరావు విరచిత "కవనవిజయం" సాహిత్య రూపకం 525 వ ప్రదర్శన 27 వ తేదీన ఆదివారం సాయంత్రం 7 గంటలకు చీరాలలోని కె.జి.యం హైస్కూల్ ఆవరణలో,వాసుదేవ విలాస్ సెంటర్ నందు ఘనంగా ఆద్యంతం హృద్యంగా సాగింది. తొలుత కవులను సభకు పరిచయం చేసిన డా. భూసురపల్లి వెంకటేశ్వర్లు ప్రయోక్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. ఏడుకొండలు(ప్రబంధకవి), నట్టే ప్రసాద్ (భావకవి), కప్పగంతు జయరామయ్య(అభ్యుదయ కవి), ఈదుమూడి ఆంజనేయులు(విప్లవకవి),డా. నూనె అంకమ్మరావు (దిగంబరకవి),డా. బీరం సుందరరావు (దళితకవి), తేళ్ళ అరుణ(స్త్రీవాద కవయిత్రి), కసుకుర్తి శ్రీనివాసరావు (సినీకవి), నూకతోటి శరత్ బాబు(ప్రజాకవి),ఈదుమూడి జయంతి(నవలారచయిత్రి),బత్తుల బ్రహ్మారెడ్డి (క్లార్క్ సూర్యారావు) లు పాత్రధారులై తమ కవితాగానంతో సభను అలరింపచేశారు. సమకాలీన సమాజంపై ప్రముఖ కవుల అక్షర శతఘ్నులతో సభ కరతాళ ధ్వనులతో మార్మోగింది. ఈ సాహిత్య రూపకాన్ని తిలకించిన ప్రజానీకం హర్షాతి రేకాలను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమానికి గీతా సర్వీస్ ట్రస్ట్ బాధ్యులు వలివేటి మురళీకృష్ణ, జయశ్రీ దంపతులు సమర్పకులుగా వ్యవహరించగా, డా.నాగభైరవ ఆదినారాయణ దర్శకత్వంలో సాగిన సాహితీ రూపకం ప్రేక్షకుల్ని ఆద్యంతం బాగా ఆలోచింపజేసి హృదయాలను ఆకట్టుకుంది.సభ అనంతరం నిర్వాహకులు కవనవిజయం బృందాన్ని ఘనంగా సత్కరించారు.

# భూసార పరీక్షలు -మట్టి నమూనాల సేకరణ పై అవగాహన కార్యక్రమం





**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 28**

మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ రైతు సేవ కేంద్రల సిబ్బందికి, రైతులకు భూసార పరీక్షలు –మట్టి నమూనాల సేకరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ విధానం, పొలం అంతా ఒకే రకంగా ఉన్నప్పుడు ఐదు ఎకరాలకు ఒక నమూనా తీయాలి మట్టి నమూనా తీయవలసిన పొలంలో 10-12 చోట్ల మట్టిని సేకరించాలి. మట్టి స్వీకరించాల్సిన ప్రదేశంలో చెత్తాచెదారం తీసివేసి పారా లేదా పలుగు తో వి ఆకారంలో 15 సెంటీమీటర్లు లోతు గుంత తీయాలి. ఇందులో పై నుండి దిగువకు ఒకే మందంలో మట్టి పొరను తీయాలి. ఇలా అన్నిచోట్ల సేకరించిన మట్టిని గోనె పట్టా లేదా పాల్తిన్ పట్టాపై వేసి మట్టినంత బాగా కలిపి చతురస్రాకారంలో పరిచి నాలుగు భాగాలుగా చేసి ఎదురు ఎదురు భాగాలు తీసివేయాలి. మిగిలిన రెండు భాగాలను కలిపి మరల ఇదే విధంగా చేయాలి . ఈ విధంగా అరకిలో మట్టి వచ్చేవరకు చేస్తుండాలి . అరకిలో మట్టిని ఒక పాలథీన్ కవర్లో వేసి రైతు వివరాలు సర్వే నెంబరు పంటలు తదితర వివరాలతో పరీక్ష కేంద్రానికి పంపాలి. ఈ విధంగా పంపిన మట్టినీ భూసార పరీక్ష కేంద్రంలో 12 రకాల పరీక్షలు చేసి ఫలితాలను రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్థవీడు మండ లానికి 668 మట్టి నమూనాలను సేకరణ కొరకు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగినది . మే 15లోపు లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

# నారాయణస్వామి ఆదాయం రూ. 1,17,548/



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 28**

చంద్రశేఖరపురం మండలం లోని మిట్టపాలెం గ్రామం లో వెలిసియున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ. 1,17,548/- ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయము రూ. 48,570/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయము రూ. 29,730/- , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయము రూ. 36,248/- ఇతర విరాళముల ద్వారా ఆదాయము 3,000/- రూపాయలు వచ్చినట్లు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులపై అలసత్వం వద్దు

**– జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**– మీ కోసం కార్యక్రమంకు 69 ఫిర్యాదులు**

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 28**

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుదిక్కుల నుండి వచ్చిన 69 ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

ఒంగోలు కర్నూలు రోడ్డులో ఒక కమర్షియల్ బిల్డింగ్ లో జిమ్ నడుపుకుంటామని తన బిల్డింగ్ ను ఇద్దరు వ్యక్తులు అద్దెకు తీసుకొని, తన సంతకాలను ఫోర్జరీ చేసి, ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి జిమ్ బిజినెస్ కొరకు బ్యాంకులో లోన్ తీసుకోని తరువాత చెల్లింక పోవటంతో బ్యాంకు వారి నుండి నోటీసులు రావటంతో సదరు విషయంపై అడుగుతుంటే వారు బెదిరిస్తున్నట్లు ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు. .. కుటుంబ అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి , ఒక ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని షూరిటీగా పెట్టి ఐదు లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించుటకు ఇటీవల క్లోజ్ చేసిన సిండికేట్ బ్యాంకు చెక్కు ఇచ్చి మోసం చేశారని, అడుగుతుంటే బెదిరిస్తున్నట్లు ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, డిసిఆర్బీ సీఐ దేవప్రభాకర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.






# వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి



**బెస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 28**

బేస్తవారిపేట శాఖ గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు సోమవారం గ్రంథ పాలకులు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ వేసవి శిక్షణ తరగతుల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వెలుగు సిసి సిహెచ్ గంగాధర్ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో సమయం వృధా చేసుకోకుండా గ్రంధాలయాలకు వెళ్ళిన గ్రంథ పఠనం ద్వారా విజ్ఞానం పెంచుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో ఉన్న మ్యాగజైన్లు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ వేసవి శిక్షణ మొదటి రోజు కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు పీవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో మృతి చెందిన రెహానాకు తుందివీడ్కోలు పలికిన బంధువులు





## ముస్లీం సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు

## కన్నీరు మున్నీరుగా విలపించింన బంధువులు

## విషాధచాయలు అలముకున్న కంచిపల్లి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 28**

గిద్దలూరు మండలం కంచిపల్లి గ్రామానికి చెందిన రెహానా బేగం బయో మెడికల్ మాస్టర్ చదివెందుకు 2017లో జర్మనీకి వెళ్ళింది తిరిగి 2023 లో కంచిపల్లి కి వచ్చితిరిగి వెళ్ళింది . ఆసమయంలో రెహానాకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో ఆమెకు బ్లెడ్ క్యాన్సర్ అనితేలింది దాంతో రెహానా బేగం జర్మనీలో 22 నెలల కాలం జర్మనీ లో వైద్యులు వైద్య సేవలు అందించారు. కానీ రెహానాబేగం ఈనెల 23 న తుదిశ్వాస విడిచారు. 22 నెలల పాటు చికిత్స అందించామని అయిన ఫలితం



శూన్యమైనదని. ఈనెల 23వ తేదీ రెహానా మృతి చెందిందని ఆమె బంధువులు వెల్లడిం చారు. రెహానాబేగం పార్థివ దేహాన్ని ఆదివారం రాత్రి కంచిపల్లెకు తీసుకొచ్చారు సోమవారం ఉదయం ఆమె బంధువులు ముస్లీల సాంప్ర దాయం ప్రకారం ఆమెకు అంత్యక్రియలు నిర్వహిం చారు. ఈ విషాద సంఘటన చూచిన ప్రతి తల్లిదండులు కన్నీరుమున్నీరుగా విలపిం చారు. రెహానా బేగం మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ ను సన్మానించిన బోయళ్ల నారాయణరెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 28**

చంద్రశేఖరపురం మండల తహసిల్దార్ గా విధులు నిర్వహించి బదిలీపై ఎర్రగొండపాలెం తహసిల్దారుగా వెళ్తున్న మంజునాథరెడ్డిని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి ఘనముగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గోను చంద్రశేఖర్ రెడ్డి, రేనాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 28**

కడప జిల్లా, బ్రహ్మంగారి మఠంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం నాడు దర్శించుకున్నారు. బ్రహ్మం మఠంలో ఓ ప్రవేట్ కార్యక్రమం లో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యే టీడీపీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ పూజార్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, కౌన్సిలర్ బి చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# ఆల్ ఇండియా స్పోర్ట్స్ మీట్‌కు కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 28**

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో మే నెల 5,6వ తేదీలలో జరిగే ఆల్ ఇండియా వ్యవసాయ కళాశాలల స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనేందుకు సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మునయ్య,సుదేవు, యమున సోమవారం బయలుదేరి వెళ్లారు.

# పొదిలి మునిసిపల్ కమిషనర్ ను కలసిన ఎన్డీఏ కూటమి నాయకులు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 28**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణ రెడ్డి ని ఎన్డీఏ కూటమి నాయకులు పలువురు కలుసుకున్నారు పొదిలి మునిసిపల్ కమిషనర్ గా నారాయణరెడ్డి ఇటీవలే బదిలీపై పొదిలికి వచ్చి, ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని ఎన్ డి ఏ కూటమి నాయకులు సోమవారం నాడు కమిషనర్ ను ఆయన కార్యాలయంలో కలిశారు ముందుగా కమిషనర్ శాలువా, పూలదండతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే పొదిలికి సంబంధించిన పలు సమస్యలను ఎన్డీఏ కూటమి నాయకులు కమిషనర్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు రోడ్లు మంచినీటి సరఫరా, మురుగు నీటి వ్యవస్థ, పారిశుద్ధపు పనులు, స్ట్రీట్ లైట్స్ వంటి సమస్యలను వారు కమిషనర్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు అలాగే పిచ్చికుక్కల నియంత్రణ తోపాటు పట్టణంలో మాజీ ప్రధాని వాజ్ పేయి, భరతమాత విగ్రహాల ఏర్పాటు గురించి కూడా కమిషనర్ నారాయణరెడ్డి తో వారు చర్చించారు అందుకు సంబంధించి వినతి పత్రాలను అందజేశారు కమిషనర్ నారాయణరెడ్డి ని కలసిన వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి,, మండల బిజెపి ప్రధాన



కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, బిజెపి మైనారిటీ విభాగపు అధ్యక్షుడు ఎస్ కే రఫీ, బిజెపి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, తెలుగుదేశం నాయకులు బెల్లంకొండ శ్రీనివాసరావు, కల్లూరి రవికుమార్, జనసేన నాయకురాలు ఇనగంటి శైలజ తదితరులు ఉన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్




**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 28**

మండల నూతన తహశీల్దార్ గా కె వెంకటేశ్వరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. పొన్నులూరు రీ సర్వే డిప్యూటీ తహశిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కె వెంకటేశ్వరావు పదోన్నతపై జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు పుల్లల చెరువు తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మధ్య వర్తులను సంప్రదించకుండా రైతులు,ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు.

# సేవా గుణమే ఉత్తములుగా తీర్చిదిద్దుతుంది




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 28**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు లోని సంజీవనీ అనాధ ఆశ్రమం లోని వృద్ధులకు సోమవారం నాడు బ్రడ్స్ పండ్లు బిస్కెట్స్ మజ్జిగ ప్యాకెట్లు జీరా బ్యాటిల్స్ పంపిణి చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్బంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ గారు మాట్లాడుతూ సేవా గుణమే ఉత్తములుగా తీర్చిదిద్దుతుంది జన్మ నిచ్చిన తల్లిదంద్రులకు రక్తం పంచుకుని పుట్టిన అన్న తమ్ముళ్లను అక్క చెల్లెళ్లను ప్రేమించాలని కుటుంబ సభ్యులను ప్రేమించిన వారు ప్రపంచంలో ఇతరులను ప్రేమించ గలరని, సాటి మనిషి పట్ల ప్రేమ దయ జాలి కరుణ కలిగి ఉంటేనే మన జీవితానికి అర్థం పరమార్థం అని మనిషికి మనిషి అండగా ఉండడమే భగవంతుడికి అత్యంత ఇష్టమైన ఆరాధన అన్నారు. మానవుడుజీవించినంత కాలం దయ దాక్షిణ్యాలు ప్రదర్శించడంలోనే దైవత్వం ఇమిడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో సంజీవని అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఓ రాజశేఖర్ యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు రత్నం సిద్దయ్య పీరయ్య శ్రీనివాసులు కాశయ్య నాయబ్ పాల్గొన్నారు.

# చిన్న కండ్లేరుకు నిధులు విడుదల చేయాలి...



**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 28**

తీగలేరు కాలువను పుల్లల చెరువు చిన్న కండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించాలని రైతు సంఘం నాయకులు జీవి గురునాధం, కోర్లకుంట జానకీ రఘు,ఎల్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డ్ ఉద్యమం పుల్లల చెరువు మండలం రాచకొండ గ్రామంలో చేపట్టారు. మండలంలోని రాచకొండలో సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. తీగలేరు కాలువ ఆవశ్యకత, వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అత్యంత వెనుక బడిన ప్రాంతం పుల్లలచెరువుకు, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో గల తీగలేరు టి-5 కాలవను పుల్లలచెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమావేశానికి రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి తీగలేరు కాలువను పుల్లచెరువు వరకూ విస్తరించాలని, లేకుంటే ఈ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బూచేపల్లి వెంకటేశ్వర్లు, బాణాల రామయ్య,నారు వెంకట రెడ్డి, బంగారు రెడ్డి, యల్లా రెడ్డి, రామిరెడ్డి, వెంకట రమణ, ఎరుకలయ్య, వెంకటరాములు, వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

# శభాష్... ముని శ్రీను!

## గట్టెక్కించిన మహిళల నీటి కష్టాలు

## శ్రీనుకు, కృతజ్ఞతలు తెలిపిన శ్రీపతి నగరవాసులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 28**

ప్రజల కష్టాలు తీర్చి, వారిని ఆదుకున్న వాడే నిజమైన నాయకుడు అని ముని శ్రీనివాసులు నిరూపించుకున్నారు పొదిలి పట్టణ శివారులోని దర్శి రోడ్డు ప్రాంతంలో కూలి పనులతో జీవనం సాగించే శ్రీపతి నగర్ వాసులు అక్కడి నీటి బోరు చెడిపోవడంతో ఎంతో కాలంగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న పొదిలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముని శ్రీనివాసులు సమస్యను ఎమ్మెల్యే నారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి దగ్గరుండి చెడిపోయిన బోరును మరమ్మతులు చేయించారు దీంతో శ్రీపతి నగర్ వాసుల నీటి కష్టాలు తీరిపోయాయి అసలే వేసవికాలం కావడంతో నీటి కోసం తాము పడుతున్న కష్టాలను చూసి స్పందించి బోరు రిపేరు చేయించడంతోపాటు నీటి కష్టాలు తీర్చిన నాయకుడు ముని శ్రీనివాసులకు అక్కడి ప్రజలు ముఖ్యంగా మహిళలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులు మట్టి పరీక్షలు జరిపించాలి

## మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 28**

రైతులు తమ పొలాల్లో తప్పనిసరిగా మట్టి పరీక్షలు జరిపించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని బుచ్చనపాలెం గ్రామంలో సోమవారం నాడు మట్టి పరీక్షల ఉపయోగాలపై రైతులకు క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారి జైనులబ్దిన్ రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు జరిపించడం వల్ల ఏ మేరకు పోషకాలు ఉన్నాయో అర్థమవుతుందని, తద్వారా అవసరమైన రసాయన ఎరువులు వాడేందుకు అవకాశం ఉంటుందన్నారు పోషకాలపై అవగాహన లేకుండా విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడినట్లయితే భూమిలో సారం తగ్గి వ్యవసాయానికి భూమి పనికి రాకుండా పోతుందని ఆయన హెచ్చరించారు అలాగే వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ స్వయంగా క్షేత్రస్థాయిలో పొలాల్లో రైతులతో



పాల్గొని వారికి అర్థమయ్యే రీతిలో మట్టి పరీక్షల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ తోపాటు వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## విజయవాడ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల తో రాష్ట్ర అసంఘటిత కార్మికుల చైర్మన్ మరియు దర్శి నియోజకవర్గం ఇంచార్జీ కైపు వెంకటకృష్ణారెడ్డి





**దర్శి ఏప్రిల్ 28 పెన్ పవర్ :**

రాష్ట్ర లో కార్మికుల సమస్యల గురించి వివరించడం జరిగింది. ఉపాధి కార్మికుల జీతాలు గత ఏడు నెలల గా ఇవ్వడం లేదు అని తెలియజేయడం జరిగింది. మున్సిపల్ కార్మికుల జీతాలు గురించి పట్టించుకునే వాళ్ళే లేరు. రైతుల గిట్టుబాటు ధరలు లేవు. మహిళా మీద అఘాయిత్యాలు గురించి తెలియజేయడం జరిగింది. కార్మికుల ఆరోగ్య సంరక్షణ ఇన్సూరెన్స్ పాలసీల గురించి తెలియజేయడం జరిగింది. దర్శి నియోజకవర్గం లో ఉన్న సమస్యల గురించి తెలియజేయడం జరిగింది. రాష్ట్ర లో గంజాయి మరియు లిక్కర్ మాఫీయా ఎక్కువ అయినవి అని తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో మరియు దర్శి నియోజకవర్గంలో భారీగా ఇసుక మరియు మట్టి మాఫియా ఎక్కువ అయిపోయింది అని తెలియజేయడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

**ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి**

**ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల్లో అవగాహన కల్పించాలి.**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 28**

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి సచివా లయ సిబ్బందిని ఆదేశించారు సోమవారం సాయంత్రం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని సచివాలయాల సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వారి అవసర నిమిత్తం సచివాలయం వచ్చినప్పుడు వారికి తగిన సూచనలు ఇస్తూ వారి దరఖాస్తును సకాలంలో పరిష్కారం చేసి వారికీ అందచేసే జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిస్పక్షపాతం లేకుండా అర్హులకు లబ్ది జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల్లో అపోహలు లేకుండా అవగాహన కల్పించి అరులైన ప్రతీ ఒక్కరికి పథకాలను అమలు చేసే బాధ్యత సచివాలయ సిబ్బందిదేనన్నారు. నియోజకవర్గంలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను, సచివాలయాలను, తప్పనిసరిగా తనిఖీ చేస్తానన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా పాలనే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమీషనర్ ఐ. శ్రీనివాసులు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, పట్టణ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గోన్నారు..

# పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి

### శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### స్వయంగా బిందెకి నీళ్లు పట్టి మహిళలకు అందించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే

**ఉలవపాడు పెన్ పవర్, ఏప్రిల్ 28**

మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉలవపాడు మండలం, బద్దిపూడి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్మించిన సి.సి రోడ్డు త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలసి స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని కూటమి ప్రభుత్వం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్నడు లేని విధంగా మండలంలోని ప్రతి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బద్దిపూడి గ్రామంలో ప్రతి ఇంటికి పైప్ లైన్ తో నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కందుకూరు నియోజకవర్గం లో తాగునీటి సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి నీటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే





ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామి గారి నిలిపేందుకు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**బిందెలతో మహిళలకు నీళ్లు పట్టించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే....**

బద్దిపూడి గ్రామంలో వాటర్ పైప్ లైన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమీపంలోని కుళాయి వద్ద కొల్లాయిని ఓపెన్ చేసి మహిళలకు బిందెలతో నీళ్లు పట్టించారు. దీంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, స్థానిక నాయకులు బ్రహ్మానంద రెడ్డి, చేజర్ల వెంకట్రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు మరియు మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 28**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్ధసారధి, శ్రీమాధురి, విజయజ్యోతి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 268 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 28**

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వలేటివారిపాలెం లో ని కొత్త పెట్రోల్ బంకు దగ్గర హైవే రోడ్డు మీద సోమవారం సాయంత్రం జరిగింది. ఈ ఘటనలో అత్తింటివారిపాలెం గ్రామానికి చెందిన కొల్లూరి మాధవరావు (47) అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొల్లూరి మాధవరావు ఎల్ఐసి ఏజెంట్ గా పనిచేస్తున్నారు . మాధవరావు కందుకూరు నుంచి పామూరు వెళ్తున్నారు. ఇదే క్రమంలో వలేటివారిపాలెం గ్రామం చెందిన ట్రాక్టర్ భూపాలపురం వైపు నుంచి వలేటివారిపాలెం గ్రామంలోకి మట్టి తోలుకొని వస్తుంది . ఈ ఘటనలో మాధవరావు అక్కడికక్కడే మృతి చెందారు . మాధవరావు కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి

**రూ.30 వేల కోట్లతో సంక్షేమ పెన్షన్లు**

**దశల వారీగా హామీలు అన్నీ అమలు చేస్తాం**

**కరెంట్ కష్టాలు తీర్చడానికి సబ్ స్టేషన్ల నిర్మాణం**

**రాజధాని లేకుండా చేసిన వైసీపీ..,**

**రాష్ట్రాన్ని నవ్వుల పాలు చేసింది**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 28**

కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో సోమవారం పర్యటించిన ఆయన ఉలవపాడు మండలం మన్నేటికోటలో సుమారు రూ.4 కోట్లతో నిర్మించే 33-11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిపి శంకుస్థాపన చేశారు. వ్యవసాయపరంగా లో ఓల్టేజ్ సమస్యల కారణంగా రైతులు ఇబ్బంది పడకూడదనే సబ్ స్టేషన్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం అదే మండలంలోని బద్ధిపూడి గ్రామంలో సీసీ రోడ్లతో పాటు వాటర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ రైతులతో పాటు ప్రజలెవ్వరూ ఇబ్బంది పడకూడదని లోడ్ కు అనుగుణంగా అవసరం అయిన ప్రాంతాల్లో సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. పీఎం సూర్యఘర్ పథకంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటిపైన సోలార్ ప్యానళ్ళు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని మంత్రి తెలిపారు. దీని వలన కరెంట్ కష్టాలు కొంత మేర తగ్గుతాయన్నారు. సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రాయితీ అందుతుందని చెప్పారు. సబ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో పీఎం కుసుమ్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 10,000 సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లకు అనుమతులు పొందామని తెలిపారు.





**సంక్షేమ పెన్షన్లతో నూతన శకానికి నాంది...**

కేవలం సంక్షేమ పెన్షన్ల కోసమే సుమారు రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం నూతన శకానికి నాంది పలికిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. రూ.రెండు వేలు ఉన్న సామాజిక పెన్షన్ ను రూ.3 వేలు చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం ఒక్క సంతకంతో మూడు వేల పెన్షన్లను నాలుగు వేలకు పెంచడమే కాకుండా నాలుగు వేలు ఉన్న పెన్షన్లను ఆరు వేల రూపాయిలు చేశామన్నారు. రూ.10 వేల దివ్యాంగుల పెన్షన్ ను 25 లక్షల మందికి ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పూర్తి స్థాయి దివ్యాంగుల పెన్షన్ ను కూడా నెలకు రూ.15 వేలు చేశామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. గత ఐదేళ్లలో రోడ్ల మరమత్తులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని తెలిపిన గొట్టిపాటి.., కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.800 కోట్లతో రహదారుల మరమత్తులు చేయడమే కాకుండా.., రూ.600 కోట్లతో తారు రోడ్లు బాగు చేశామని తెలిపారు. అన్న క్యాంటీన్లను మరలా ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, దశల వారీగా అన్ని నెరవేరుస్తామని తెలిపారు.

**జరాజధాని కాలయాపనతో రాష్ట్రం నవ్వులపాలు...**

మూడు రాజధానులంటూ కాలయాపన చేసిన వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేసిందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని ఎక్కడ అంటూ అంతా నవ్వుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మే 2వ తేదీ ప్రధాని నరేంద్రమోడీ అమరావతి పునర్నిర్మాణం చేయనుండడం., కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అన్ని ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో విశాఖలో సాఫ్ట్ వేర్ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ సాఫ్ట్ వేర్ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామన్నారు. దర్శి, కనిగిరి ప్రాంతంలో త్వరలోనే రెండు సోలార్ పార్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**జతెలుగుదేశంలోకి 100 కుటుంబాలు......**

ఉలవపాడు మండలం బద్ధిపూడి గ్రామానికి చెందిన రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు మంత్రి గొట్టిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసంతో తామంతా తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పలువురు పేర్కొన్నారు. అదే విధంగా కందుకూరు నియోజకవర్గంలో మత్స్యకార భరోసా అందుకున్న పలువురు లబ్ధిదారులు మంత్రి గొట్టిపాటికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల మారణకాండ మానవత్వానికి మాయని మచ్చ

## - జిల్లా జమియత్ ఉలేమా ఏ హింద్





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 28**

కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్రదాడి మానవత్వానికి మాయని మచ్చ అని ప్రకాశం జిల్లా మియత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు మౌలానా పఠాన్ అబ్దుల్ రహీం, కార్యదర్శి సయ్యద్ ఆసిఫ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అమాయక పౌరులను హతమార్చటం దారుణం అమానుషం అని పేర్కొన్నారు. జరిగిన మారణ హోమం తో దేశం తల్లడిల్లుతుంటే మరోవైపు కొందరు దీన్ని మతం రంగు పులమటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉగ్రవాదులకు మతం ఉండదని ఏ మతం వారు చేసిన దీనిని తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఇస్లాం వ్యవస్థ ఇలాంటి చర్యలను ఏమాత్రం ప్రోత్సహించదని స్పష్టం చేశారు. దివ్యఖురాన్ లో మొహమ్మద్ ప్రవక్త ప్రవచనాల్లో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం కు మాత్రమే ప్రాముఖ్యత ఉందన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటించారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమయంలో శాంతి సామరస్యాలకు ఎలాంటి విఘాతం కలవకుండా చూడాలని కోరారు. పవిత్ర ఖురాన్ ప్రకారం ఏ మతానికి సంబంధించిన అమాయక వ్యక్తులను చంపటం ద్వారా సర్వమానవాళిని చంపినంత పాపాన్ని మూటగట్టుకున్నట్టు అవుతుందని తెలిపారు. ప్రేమ, శాంతి, సామరస్యం,సౌభ్రాతృత్వం ఇస్లాం మౌలిక సూత్రాల్లో భాగమని దివ్య ఖురాన్లో మొహమ్మద్ ప్రవక్త హదీసుల్లో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు.

## మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే విధంగా రాజధానిని నిర్మాణం

### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..!




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 28:**

అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి మే 2 న ప్రధాని నరేంద్రమోదీ వస్తున్న క్రమంలో.. ప్రధాని సభకు వచ్చే వారికి చేయాల్సిన ఏర్పాట్లపై మచిలీపట్నం కలెక్టరేట్ లో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ డీ కే బాలాజీ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం..ప్రధాని నరేంద్రమోదీ సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయడం, రవాణా సదుపాయం, తాగు నీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభ వేదికకు చేరుకోవడం వంటిసన్నాహాక ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రులు.. ప్రధాని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మంత్రులు..ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీ మంత్రి పీతల సుజాత, కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు, కూటమి సీనియర్ నేతలు..మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే విధంగా రాజధానిని నిర్మాణం : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.దేశ చరిత్రలో ఎవ్వరూ చేయని త్యాగం అమరావతి రైతులు చేసి, 33 వేల ఎకరాలు రాజధానికి ఇచ్చారు. నాడు టీడీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని ప్రారంభిస్తే, రాక్షస పాలనతో జగన్ మోహన్ రెడ్డి మధ్యలో వదిలేశారు..ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించి, మూడు ముక్కలాటతో అమరావతి రాజధానే లేకుండా చేశారు.నాడు అమరావతి రైతులు ఎడతెగని పోరాటం చేసినా, నాటి ప్రభుత్వానికి రైతుల ఘోష వినపడలేదు. మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే విధంగా రాజధానిని నిర్మించబోతున్నాం. అమరావతి రాజధాని పునర్ నిర్మాణంలో మేము కూడా భాగస్వాములం అవుతామంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు. అమరావతి మనందరి రాజధాని అనే భావనతో, ఉత్తరాంధ్ర, రాయలసీమ నుంచి కూడా పెద్ద ఎత్తున రాజధానికి ప్రారంభోత్సవానికి ప్రజలు రాబోతున్నారు..ప్రధాని సభకు విచ్చేసే ప్రజలకు తగిన ఏర్పాట్లు, రవాణా సదుపాయం, తాగు నీరు అందించడం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సకాలంలో సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయడంపై ఈ సందర్భంగా చర్చించాం..కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ కు మంచిరోజులు వచ్చాయి..నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి..పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై తిరిగి కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది..రాబోయే 4 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలే మారబోతున్నాయి.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా ప్రధాని మోదీ సహాయ సహకారాలు అందిస్తున్నారు..

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన కోటపాటి

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 28.**

ఈనెల 10వ తేదీ విజయవాడలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను తన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## అక్రమంగా నిల్వ ఉంచిన 48 బాటిల్స్ డిఫెన్స్ మద్యం స్వాధీనం




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 28:**

ఈరోజు అనగా న రాబడిన సమాచారం మేరకు, బాపట్ల ప్రొహిబిషన్ - ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బాపట్ల టౌన్ లోని సంజయ్ గాంధీ కాలనీ లో దాడులు నిర్వహించి, కుప్పిలి నాగ సాయి గణేశ్ అను వ్యక్తి ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 750% పరిమాణం కలిగిన (48) డిఫెన్స్ మద్యం సీసాలను సీజ్ చేయడమైనది. తదుపరి, కుప్పిలి నాగ సాయి గణేశ్ అను వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండు కు తరలించడమైనది. తదుపరి, బాపట్ల ప్రొహిబిషన్ - ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక ఎవరైనా సరే, డిఫెన్స్ మద్యం లేదా నాన్-డ్యూటీ పైడ్ లిక్కర్ ను అమ్ముతున్నా, నిల్వ ఉంచిన మరియు సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది తెలిపిన నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వవలసినదిగా కోరడమైనది. ఈ దాడులలో బాపట్ల ప్రొహిబిషన్ - ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక , సబ్-ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక మరియు సిబ్బంది పాల్గొనడమైనది.

## కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ గా నెట్టెం రఘురామ్..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 28:**



కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ గా మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలో పలు జిల్లాల కేంద్ర సహకార బ్యాంక్ లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షునిగా ఉన్న రఘురామ్ ను జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ గా నియమించారు. మూడు సార్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన చంద్రబాబు మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు.

# విద్యుత్ ప్రభల వద్ద అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

## డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్




**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 28**

పీసీపల్లి మండలంలో వెంగళాపురం గ్రామ సమీపంలో ప్రసిద్ధిగాంచిన అమ్మలగన్న అమ్మ పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ్లు మే 16న జరుగనున్నాయి . నేపథ్యంలో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని అన్నారు. అలా కాకుండా అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు . ప్రభల వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కమిటీ వారిదేనని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి అన్నారు. ఆదివారం పాలేటి గంగమ్మ గుడి ప్రాంగణంలో విద్యుత్ ప్రభల ఏర్పాటుచేసే నిర్వాహకులకు పోలీసులు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజలు స్టేజి వద్దకు రాకుండా మూడు వైపులా బరన్ బార్ కేటింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు పోలీస్ శాఖ ఉత్తర్వుల ప్రకారం తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌండ్ పొల్యూషన్ లేకుండా నిబంధనలకు అనుగుణంగా అనుసరించి సౌండ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభల వద్ద ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలలో ఎలాంటి అసభ్యకరమైన డాన్సులు ఫ్లోర్ మూమెంట్స్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభల మీద ఏర్పాటు చేసే సమావేశాలలో ఎదుటి వ్యక్తులనుగాని పార్టీలనుగాని వర్గాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు. ఎవరైనా అలాంటి వ్యాఖ్యలు చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభల వద్ద బందోబస్తులో ఉన్న పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. తిరుణాలలో అన్నదాన సత్రాల వద్ద వివిధ వర్గాల వారు ఏర్పాటు చేసుకునే అన్నదానంలో ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మైకులలో తెలియజేస్తూ నిర్వాహకులు వ్యవహరించాలన్నారు. పోలీసు వారు సూచించిన ప్రదేశంలోనే వాహనాల పార్కింగ్ చేసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు డిఎస్పీ వెంట సిఐ ఖాజావలి ,పీసీపల్లి ఎస్సై జి కోటయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రధాని మోదీ.. అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

## రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి -అమరావతి అందరిది... రాష్ట్రానికి ఆత్మవంటిది

## నియోజకవర్గ టీడీపీ నేతలతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ, పరిశీలకులు సుధాకర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 28**

అమరావతి రాజధాని పనుల పున: ప్రారంభానికి మే 2వ తేదీన రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం నేతలకు దిశానిర్దేశం చేశారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో నారా చంద్రబాబు నాయుడు గారు ఏర్పాటు చేశారన్నారు.. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశారని, తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోందని అదే విధంగా మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని, అందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్మిస్తున్నారని, రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిదన్నారు. హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం: నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డిమాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మెందుకెళు _న్నామని గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి తెలిపారు. మే 2న జరిగే దేశ ప్రధాని మోడీ పర్యటనలో గిద్దలూరు నియోజకవర్గం నుండి వేలాది మంది పాల్గోని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400




కేంద్రం కేటాయించిందన్నారు. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్న



క్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని, వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు, సొసైటీ బ్యాంకు ఛైర్మన్లు, కౌన్సిలర్లు, క్లస్టర్, ఇంచార్జ్ లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి దీపాలకు మరమ్మత్తులు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 28:**

మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం

**-ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పిలుపు**

**-రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 28**

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనపై సోమవారం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగినది. ప్రధాని పర్యటన ను జయప్రదం చేసేందుకు చేపట్టాల్సిన చర్యల పై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేదుకు వస్తున్న ప్రధాని బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని నాయకులను కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సభకు హాజరయ్యే ప్రజలకు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుండి సుమారు 5 వేల మంది తగ్గకుండా వెళ్ళాలి అన్ని దామచర్ల పేర్కొన్నారు. సభకు ప్రజలను తీసుకువెళ్లే వాహనాల్లో అందరికీ సరిపడా తాగునీరు, ఆహారం ఉంచాలని నిర్వాహకులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరిశీలకలు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి, మేయర్ గంగాడ సుజాత, పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్స్ ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# త్వరితగతిన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి - మంత్రి రవికుమార్

**ఈ సబ్ స్టేషన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం**

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**













**ఉలవపాడు పెన్ పవర్, ఏప్రిల్ 28**

మండలంలోని మన్నేటికోట పంచాయతీలో సోమవారం నాడు 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. ఇది కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లో 4 సబ్ స్టేషన్ కు అనుమతులు లభించాయని వాటిలో మొదటి విడతగా ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మిగిలిన 3 సబ్ స్టేషన్ లో కూడా త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మన్నేటికోట ప్రాంతంలో ఎక్కువ రైతులు మామిడి, సపోటా తోటల పైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికి గతంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్నారని ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావులకు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపర్నెంట్ ఒంగోలు కట్టా వెంకటేశ్వర్లు, కందుకూరు నియోజకవర్గం డివిజన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగ సముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, స్థానిక నాయకులు నాళం గోవిందమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిమ్మిరి వెంకటేశ్వర్లు వీరగంధం సత్యనారాయణ చిమ్మిరి మోహన్రావు, గోత్తుల పున్నయ్య, వెంకటేశ్వర్లు, మందాడి రామారావు, బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు, వెంకటసుబ్బయ్య, మద్దసాని మహేంద్ర , సుదర్శి శ్రీనివాసులు అంచుపోగు వాసు తొట్టెంపూడి మాల్యాద్రి, బొడ్డు ప్రసాద్ సన్నిబోయిన ప్రభావతి, దార్ల యలమందమ్మ, అమ్మనబోలు రమేష్, నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, అల్లం వెంకటేశ్వర్లు, పొడపాటి మహేష్, ఉలవపాడు మండలం అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో 100పైగా కుటుంబాలు చేరికలు

**:అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబునాయుడు**

**గొట్టిపాటి రవికుమార్ -సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత -ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 28:**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతుగా ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామం నుంచి కూనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో 100 పైగా కుటుంబాలు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా, మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని నమ్మి గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వైసిపి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో రాష్ట్రం దూసుకుపోతుంది అని చెప్పారు. స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలుకుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.. తెలుగుదేశం పార్టీలో పాత కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన కూనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బద్దిపూడి పంచాయతీలో వైసీపీ పార్టీకి చెందిన వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కూనం రాఘవరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తలందరూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, బ్రహ్మానందరెడ్డి అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కూటమినేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ప్రాంగణంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ

**ఏ.కే.యూలో ఘనంగా యాంటి డ్రగ్స్ కార్యక్రమం**



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఏప్రిల్ 28**

సమాజాన్ని ముఖ్యంగా యువతను చెడు మార్గంలో పయనింప జేస్తున్న డ్రగ్స్ వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అదే సమయంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీని డ్రగ్స్ రహిత విశ్వ విద్యాలయంగా తీర్చి దిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు అన్నారు. స్థానిక ఏ.కే.యూ కళాశాల ప్రాంగణం లో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరుల సూచనల మేరకు యాంటీ డ్రగ్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష నేటి సమాజంలో మరొకటి ఏమీ లేదని అందువల్ల ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపానికి గురి కాకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరచ వలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ఏకేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ వ్యవస్థల్లోనూ, విద్యా సంస్థల లోనూ వెలుగు చూడకుండా అనేక విషయాలు జరుగు తూనే ఉంటాయని, యాంటి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు, మనో విజ్ఞాన వైద్యులు చెబుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సరదాగా ప్రారంభమయ్యే డ్రగ్స్ వినియోగం అనేది జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ వినియోగం, ర్యాగింగ్ లేని విశ్వ విద్యాలయం గా ఆంధ్ర కేసరి యూనివర్శిటీని నేటి సమాజంలో నిలిపేందుకు విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఏ.కే.యూలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, సమిష్టి కృషితో పని చేయాలని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పిలుపు ఇచ్చారు. అంతే కాకుండా నేటి సమాజంలో డ్రగ్స్ వినియోగం, ర్యాగింగ్ వల్ల చివరికి విద్యార్థులు తమ మానసిక సామర్థ్యాలను కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడటం అనేది బాధాకరమని అన్నారు. ఇటువంటి డ్రగ్స్ వినియోగ భూతాన్ని మొగ్గ దశలోనే త్రుంచి వేయాలంటూ విద్యార్థినీ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com




# పెద్దవరం కొండను కొల్లగొడుతున్న అక్రమార్కులు..









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 28:**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పెద్దవరం గ్రామ శివారు చెరువు కొమ్ము పాలెం గ్రామానికి చెందిన ఒక టిడిపి వ్యక్తి ఒక వైసీపీ వ్యక్తి ఇద్దరు ఒకటై (కలిసి) ఇద్దరు గ్రామాలలో అభివృద్ధి పేరు చెప్పి అక్రమంగా మట్టిని అమ్ముకుంటున్న వైనం.. చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామానికి చెందిన వైసిపి వ్యక్తి రవి 200 మిషన్లోతో కొండను కొల్లగొడుతున్నట్లుగా సమాచారం... ఓవర్ లోడ్ తో తిరగటం వలన కొత్తగా పోసిన తారు రోడ్లు మొత్తం ధ్వంసం.... అధికారులు నిలుపుదల చేయకపోతే ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేస్తాం అంటున్న గ్రామ ప్రజలు.. అక్రమంగా కొండను కొల్లగొడుతున్న మిషన్లను అదుపులోకి తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే."మరిన్ని వివరాలు

"పెన్ పవర్ "సంచిక లో...

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బొల్లుమోర వెంకటేశ్వరస్వామి వార్షిక తిరునాళ్లకు భక్తజన సందడి

## శాంతి కల్యాణంతో కళకళలాడిన కొండవీడు కొండలు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 28 :**
కొండవీడు కొండల శిఖరాలను భక్తి పరిమళాలు తాకాయి... పురాతన బొల్లుమోర వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం జరిగిన వార్షిక తిరునాళ్ల మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. అర్చకులు స్వామివారిని విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం పండగ వాతావరణం సంతరించుకుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు "గోవింద... . గోవింద.."అంటూ చేసిన నినాదాలు కొండల గుండెల్లో మార్మోగాయి. అనంతరం భాజా భజంత్రీలతో.. అశేష భక్తజనం నడుము.. పండితుల వేదమంత్రాలతో..కన్నుల పండువగా నిర్వహించిన శాంతి కల్యాణంలో వివాహిత దంపతులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ప్రత్యేకంగా అన్నసంతర్పణ ఏర్పాటు చేసి, ఆధ్యాత్మిక తృప్తిని అందించారు. ఈ సందర్భంగా ఆలయానికి విద్యుత్ దీపాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.



## అమరావతి రాజధాని పునఃనిర్మాణం పూజా కార్యక్రమంను జయప్రదం చేయండి

– రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ కోటేశ్వరరావు





**పెన్ పవర్, ఏప్రిల్ 28,అద్దంకి**
మే రెండవ తారీకు అమరావతి రాజధాని పునర్ నిర్మాణం శంకుస్థాపన చేయడం కొరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ రానున్నందున కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం నియోజకవర్గం లోని మండల కేంద్రమైన సంతమాగులూరు విచ్చేసిన ఆయన పలు సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. 2014 నుండి 19 వరకు తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో అప్పట్లో రాజధాని నిర్మాణం కొరకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసిన విషయం తెలిసినదే. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజధానిని పట్టించుకోకుండా పిచ్చి తుగ్లక్ పరిపాలన అందించారని వ్యంగంగా అన్నారు. దీంతో రాజదాని పనులు ఆగిపోవడంతో ఎక్కడి పనులు ఒక్కడే నిలిచిపోయాయన్నారు . మరల 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతిలో రాజదాని పనులు చురుకుగా జరుగుతున్నాయని . దీనిలో భాగంగా అమరావతి పునర్ నిర్మాణం కొరకు భారత ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే నెల రెండవ తారీకున శంకుస్థాపన చేయడానికి ఆహ్వానించి ఉన్నారు. ఈ క్రమంలో మే నెల రెండవ తారీకు అమరావతిలో ప్రధాని నరేంద్ర మోడీ పునర్మాణ శంకుస్థాపనలో ప్రతి ఒక్కరు పాల్గొని భాగస్వామ్యులు కావాలని ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్, నాయకులు చేవూరు వాసు రెడ్డి, నాగబోతు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# మచిలీపట్నం వాసుల చిరకాల వాంఛ పోర్టు నిర్మాణం

## మచిలీపట్నం వాసులకు పోర్టును అంకితం చేస్తాం -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..!








**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్, 28:**
మచిలీపట్నంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్రల పర్యటన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పోర్టును పరిశీలించిన ఇరువురు మంత్రులుపోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రులు అధికారులతో కలిసి మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఇరువురు మంత్రులు.. గతంలో మచిలీపట్నం పోర్టు పనులు చాలా నెమ్మదిగా జరిగాయి..మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిమచిలీపట్నం వాసుల చిరకాల వాంఛ పోర్టు నిర్మాణం.. దీన్ని సకాలంలో పూర్తి చేసి మచిలీపట్నం వాసులకు అంకితం చేస్తాం..పోర్టు నిర్మాణానికి ఏ విధమైన అడ్డంకులకు ఆస్కారం లేకుండా అన్ని అనుమతులు వచ్చాయి. ఇప్పటి వరకు 30 శాతం పోర్టు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నాడు తెలుగుదేశం పార్టీ చేసిన కృషితోనే నేడు ఈ పోర్టు ముందుకు సాగుతోంది.



సకాలంలో పోర్టు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించాం..ప్రతి నెల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పోర్టు పురోగతిపై సమీక్షా నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో పోర్టులకు మచిలీపట్నం పోర్టు కేంద్ర బిందువుగా ఉంది.రాజధాని అమరావతికి అతి సమీపంలో కీలకమైన పోర్టు మచిలీపట్నం..తమిళనాడు రాజధాని చెన్నై, మహారాష్ట్ర రాజధాని ముంబాయి.. పోర్టుల మాదిరిగానే అమరావతికి చేరువలో ఉన్న పోర్టు మచిలీపట్నం.భవిష్యత్తులో రాజధాని అమరావతి చేరువగా ఉంటూ.. మచిలీపట్నం పోర్టు ఏపీ ప్రయోజనాల రీత్యా వ్యూహాత్మకంగా మారనుంది. మచిలీపట్నం పోర్టుకు భవిష్యత్తులో అన్ని విధాలుగా అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయి. సకాలంలో నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పోర్టుకు సంబంధించి ఏదైనా సమస్యలు వస్తే, త్వరితగతిన పూర్తి చేస్తున్నాం.అతి త్వరలో మచిలీపట్నం పోర్టును పూర్తి చేసి తీరుతాం.

# మే 2 న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రులు ఎమ్మెల్యేలు సమీక్ష..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 28:**
మే 2న జరిగే అమరావతి నిర్మాణ పునఃప్రారంభ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనుల్ని వేగవంతం చేస్తున్నాం.రాష్ట్ర నాలు మూలాల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలి రానున్నారు. కృష్ణా జిల్లా నుండి లక్ష మంది జనం వస్తారని అంచనా వేస్తున్నాం. సభకు విచ్చేసిన ప్రజలకు అన్ని రకాల సదుపాయలు కల్పించేలా అధికారుల్ని సన్నద్ధం చేస్తున్నాం. మన అమరావతి నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలిగతంలో విశాఖ





కేంద్రంగా ప్రధాని రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. ఇప్పుడు ప్రజల రాజధాని మన రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారంచుట్టబోతున్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మాజీ మంత్రి పీతల సుజాత, ఆర్టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగ జగదీశ్వర రావు పాల్గొన్నారు.

## ఎంఈవో కార్యాలయం ఎదుట టీచర్ల





**నిరసన వేటపాలెం,పెన్ పవర్,ఏప్రిల్ 28**

టీచర్ల సర్వీస్ రిజిస్టర్లోని కీలక విషయాలు వేటపాలెం ఎంఈవో కార్యాలయం నుంచి లీక్ అవుతుండడాన్ని నిరసిస్తూ.. సోమవారం యూటీఎఫ్ ఆందోళనకు దిగింది. ఎంఈవో కార్యాలయం ఎదుట సోమవారం టీచర్లు ప్రదర్శన నిర్వహించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు అంగవైకల్యానికి సంబంధించి ఆయన ఎస్ఆర్ లో నమోదైన వివరాలు బయటకు లీక్ కావడాన్ని టీచర్లు తప్పుపట్టారు. ఇందుకు బాధ్యుడైన ఎంఈవో-1 మీదచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మచిలీపట్నం బందర్ కోటలోని కోదండ రామాలయంలో స్వామి వారిని దర్శించుకున్న మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్రలు.





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 28:**

అనంతరం కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్రలు..!. ఈ సందర్భంగా మంత్రులకు తీర్థ ప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం అందించిన ఆలయ పూజారులు..ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మారిటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి ఫలితం ఎప్పటికీ ఉంటుంది

**- రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కోటేశ్వరరావు**







**పెన్ పవర్, ఏప్రిల్ 28, అద్దంకి**

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి ఫలితం దక్కుతుందని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండల కేంద్రంలో సోమవారం వెలుగు కార్యాలయం మండల గ్రామ సంఘాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన తేలప్రోలు రమేష్ ను సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమించటం ఆనందదాయకమన్నారు. రమేష్ గత 15 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి కృషి చేశారన్నారు. దీంతో ప్రతి ఒక్క అసెంబ్లీ ఎన్నికలలో గొట్టిపాటి రవికుమార్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం నూతనంగా ప్రమాణస్వీకారం చేస్తున్నటువంటి సంతమాలురు మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ ను మహిళలు అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, సీనియర్ నాయకులు చింతా రామారావు, చేవూరి వాసు రెడ్డి, మండల పరిషత్ అధికారి గద్దల జ్యోతిర్మయి, తాసిల్దార్ రవిబాబు, డిప్యూటీ తాసిల్దార్ రాఘవరావు, మండల వ్యవసాయ అధికారిని లావణ్య, సి సి లు వెంకయ్య, కోటేశ్వరమ్మ,మండల లోని గ్రామ సంఘాల అధ్యక్షులు నాగబోతు సుజాత, లీలావతి, మోటుపల్లి గోపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పేరు ప్రపంచమంతా వినిపించేలా, దేశం గర్వించేలా మోదీ సభను విజయవంతం చేద్దాం : మాజీమంత్రి











### 2న అమరావతిలో జరిగే ప్రధాని బహిరంగ సభ విజయవంతంపై పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం

### కూటమినాయకులు, టీడీపీ శ్రేణులు చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అమరావతి పునర్నిర్మాణ వేడుకను విజయవంతం చేయాలి. : ప్రత్తిపాటి

### రాజధాని నిర్మాణంతో రాష్ట్రానికి పరిశ్రమలు.. పెట్టుబడులు వచ్చి భూముల ధరలు పెరిగి ప్రజల జీవనచిత్రమే మారిపోతుంది : కావ్య కృష్ణారెడ్డి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 28 :**

మే 2న అమరావతిలో జరిగే ప్రధాని మోదీ బహిరంగసభ విజయవంతానికి కూటమిపార్టీల నేతలంతా కలిసికట్టుగా కృషిచేయాలని, దేశమంతా గర్వించేలా సభానిర్వహణ చేపట్టిన కూటమి ప్రభుత్వ కీర్తిప్రతిష్టలు ఇనుమడించేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మోదీ సభానిర్వహణ నియోజకవర్గ ఇన్ ఛార్జ్, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డితో కలిసి కూటమిపార్టీల నాయకులు, గ్రామ, మండల, నియోజకవర్గంలోని టీడీపీ ప్రధాన నాయకులతో మోదీ బహిరంగ సభ విజయవంతానికి అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు. మోదీచేతుల మీదుగా జరిగే ప్రజారాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు అనుకున్న లక్ష్యం ప్రకారం పూర్తైతే, ప్రపంచం గర్వించే రాజధానిని ప్రజలంతా చూస్తారని ప్రత్తిపాటి తెలిపారు. లక్షకోట్లపనుల్ని సకాలంలో పూర్తిచేయాలన్నదే కూటమిప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరావతి ఫలాలు పేదవర్గాలకు అంది వారు సంతోషంగా జీవించేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని ప్రత్తిపాటి చెప్పారు. ఆ దిశగా కూటమిపార్టీల శ్రేణులు రాజధాని నిర్మాణం గురించి ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. వైసీపీ అమరావతిపై విద్వేషం చిమ్మడం ఆపలేదని, ఇప్పటికీ సోషల్ మీడియాలో చిన్నచిన్న ఘటనలను భూతద్దంలో చూపుతూ ప్రజల మనసుల్లో విషబీజాలు నాటుతోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యకర్తలు వైసీపీ దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని, సోషల్ మీడియాలోచురుకైన పాత్ర పోషించాలని ప్రత్తిపాటి సూచించారు. దేశంలో మరే రాష్ట్రం అందించని విధంగా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు సామాజిక పింఛన్లు అందిస్తోందన్నారు. ఇప్పటికీ అనేక రాష్ట్రాల్లో నెలకు రూ.500లు మాత్రమే ఇస్తున్నారని, ఏపీ ప్రభుత్వం రూ.4వేలు ఇవ్వడం సామాన్యవిషయం కాదన్నారు. రాజధాని నిర్మాణంతో పాటు, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సమానఅభివృద్ధే ధ్యేయంగా కూటమిప్రభుత్వం కేంద్ర సహకారంతో ముందుకు వెళుతోందన్నారు. త్వరలోనే రాయలసీమ, ఉత్తరాంధ్రలో ప్రభుత్వం భారీ ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధమవుతోందన్నారు. జూన్ లో కర్నూల్లో మరో గొప్ప కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించనుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ప్రత్తిపాటి చెప్పారు.

**11 నెలల్లో జగన్ విధ్వంసం నుంచి కూటమిప్రభుత్వం రాష్ట్రాన్ని గట్టెక్కించింది..**

గత ప్రభుత్వం రెవెన్యూశాఖలో చేసిన అక్రమాలు, తప్పులు సరిదిద్దడం పెద్ద ప్రహసనంగా మారిందని, వీలైనంతవరకు అధికభాగం సమస్యల్ని కూటమిప్రభుత్వం పరిష్కరించిందన్నారు. భూసమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యాన్ని కూడా ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. 11 నెలల్లో జగన్ చేసిన విధ్వంసపాలన నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, ప్రజలకు సంతోషకరమైన సంక్షేమం అందించడం నిజంగా చాలా గొప్ప విషయమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మన ప్రభుత్వం చేస్తున్న, చేయబోతున్న పనుల గురించి అందరం గర్వంగా చెప్పుకోవాలన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయకుంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఇప్పటికీ చిలకలూరిపేట నియోజకవర్గంలో విడదల రజనీ చేసిన భూదందాలు, ఆక్రమణలపై ఇప్పటికీ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇంకా చాలామంది బయటకు రావడానికి సందేహిస్తున్నారన్నారు.

**ప్రధాని సభ విజయవంతాన్ని చిలకలూరిపేట ప్రజలు బాధ్యతగా భావించాలి : కృష్ణారెడ్డి**

రాక్షసపాలన పోయి రాష్ట్రంలో రాముడి వంటి చంద్రబాబు పాలన ప్రారంభంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అమరావతిలో జరిగే ప్రధాని మోదీసభను విజయవంతం చేయడం చిలకలూరిపేట ప్రజలు తమబాధ్యతగా భావించాలని కావలి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి సూచించారు. ప్రత్తిపాటి పుల్లారావు వంటి అనుభవజ్ఞుడి నాయకత్వంలో చిలకలూరిపేట సమగ్రాభివృద్ధి చెందుతోందన్నారు. నియోజకవర్గంలోని 8వేలమంది కే.ఎస్.ఎస్ (కుటుంబ సాధికార సారథులు) బీజేపీ, జనసేన కార్యకర్తలు నిబద్ధతతో పనిచేస్తే ప్రధాని సభ విజయవంతంలో నియోజకవర్గం కీలకపాత్ర పోషిస్తుందని కృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు నాయుడి జీవితం తెరిచిన పుస్తకమని, ఆయన చల్లనిదీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాజధాని నిర్మాణమనేది మనకోసం.. మన బిడ్డల భవిష్యత్ కోసమనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని కృష్ణారెడ్డి తెలిపారు. రాజధాని పూర్తైతే, పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చి భూములధరలు పెరిగి ప్రజల జీవనచిత్రమే మారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు దారు నాయక్, టీడీపీ కరీముల్లా, ఇనగంటి జగదీష్, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, వీర రెడ్డి, మద్దుమలా రవి, క్లస్టర్ లు, యూనిట్ ఇంచార్జిలు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల రిజర్వేషన్ అమలపర్చాలి

### రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా డిమాండ్





**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 28**

చీరాల మున్సిపల్ కమిషనర్ సయ్యద్. అబ్దుల్ రషీద్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా

**వివరాలలోకి వెళితే..**

చీరాల మునిసిపాలిటీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దివ్యాంగుల రిజర్వేషన్ అమలుపరచడం లేదని తేదీ.21.04.2025 న జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోమని చీరాల మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. స్పందించిన చీరాల మున్సిపల్ కార్యాలయం వారు తేదీ.26.04.2025 న ఆర్. ఓ. సి. నెం:1255/2025/ఏ 1. బి. పి. టి.202504216030 ప్రకారం ఒక ఎండార్స్మెంట్ కాపీని పంపడం జరిగింది నూతనముగా నిర్మించిన కాంప్లెక్స్ నందు దివ్యాంగులకు 5% మరియు అద్దెలో 50% రాయితీ తో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో రూములను కేటాయిస్తామని తెలపడం జరిగింది మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో వారు ఇచ్చిన ఎండాస్పెండ్ కాపీ మీద తమరు ఏ విధంగా సంతకం చేసారో దానికి సంబంధించిన విషయాలన్నిటిని మరొకసారి పునః పరిశీలించాలని జీ.వో. ఎం.ఎస్ నెంబర్. 63 ప్రకారం 1996 లోనే ప్రభుత్వం జీ.వో.లను విడుదల చేస్తే ఇప్పటివరకు అమలుపరచకపోగా ఇప్పుడు కొత్తగా కట్టే షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు ఇస్తాము అని చెప్పటం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగుల హక్కుల ఉల్లంఘనే వెంటనే దీని మీద స్పందించి అర్హులైన దివ్యాంగులకు షాపులను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగల్. సాలెహా, వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగాలంక మండలంలో బరితెగిస్తున్న బుసక మాఫియా..!

### నిద్రమత్తులో ఉన్న రెవెన్యూ అధికారులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 28:**

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలంలో గుట్టు చప్పుడు కాకుండా బుసక తోలకాలు నాగాయలంక దిగువ ప్రాంతం నుండి రాత్రి పగలు తేడా లేకుండా బుసక తోలకాలు అనుమతులు లేకుండా అట్టగోలుగా పగలు రాత్రి తేడా లేకుండా నాగాయలంక పరిసర ప్రాంతాల్లో సాగుతున్న బుసక తరలింపు పెద్ద ఎత్తున టిప్పర్లతో బసగా తరలిస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు మామూలు మత్తులో ఉండి పట్టించు కోవడం లేదు అంటున్న పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు టిప్పర్లతో ఓవర్ లోడ్ వేసుకుని ఓవర్ స్పీడ్ గా రోడ్లపై వెళుతుంటే భయభ్రాంతులకు లోన్ అవుతున్న ప్రజానీకం ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పట్టించుకుని అక్రమ బస్తా తరలింపుని ఆపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి



**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 28**

ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మణానికి వెలగపూడి విచ్చేయనున్న ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం పేరాల గోలిసదాశివ కల్యాణ మండపంలో కూటమి విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సునీల్ కుమార్, సత్యవేడు టీడీపీ ఇన్ఛార్జ్ శ్రీపతి సత్యం బాబు పాల్గొన్నారు.ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నాసిక వీరభద్రయ్య జిల్లా అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరు శివరాం ప్రసాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణ చీరాల మండలం మండల పార్టీ అధ్యక్షుడు గజవల్లి గంజి పురుషోత్తం బీసీ సెల్ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ కవుత్రపు జనార్దన్ రావు లక్కాకుల లక్ష్మి, కర్పూరపు సుబ్బలక్ష్మి నాయకులు క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ సభ్యులు భూతి ఇంచార్జ్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వేటపాలెం సుభానిని పరామర్శించినా మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 28**

చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేటపాలెం సుభాని కొద్దిపాటి అనారోగ్యంతో పట్టణంలోని కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఈ విషయం తెలుసుకొని సుభానిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ రావుని అడిగి తెలుసుకుని ఆరోగ్య విషయంలో వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మర్రి రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గేరా లింకన్ , షేక్ కాలేషా, గ్రంధి ఆంజనేయులు, యూత్ జిలాని, షేక్ కరీముల్లా, నిడమానూరి హనుమంతరావు, చుక్కా డేవిడ్ ,అఖిల్ తదితరులు ఉన్నారు.



# ఏపీ బీజేపీకి కొత్త ఛీఫ్

**విజయవాడ, ఏప్రిల్ 28, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలిసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.ఎవరి ప్రభావం... గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి



పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది. . కానీ పురంద్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

# అమరావతికి మహర్దశ



**అమరావతి, ఏప్రిల్ 28, పెన్ పవర్:**
ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్మిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటించింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి. పరిస్థితులు వేరుగా ఉండటంతో... అయితే 2014 నాటి పరిస్థితులు... 2024 నాటి పరిస్థితులు రాజకీయంగా వేరుగా ఉన్నాయి. నాడు మోదీకి చంద్రబాబు అవసరం లేదు. నేడు మాత్రం మోదీకి చంద్రబాబు మద్దతు ఖచ్చితంగా ఉండాలి. అందుకే నాడు అమరావతి నిర్మాణానికి పెద్దగా నిధులు కానీ, ప్రకటనలు కానీ చేయకుండా వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పదిహేను వేల కోట్ల రూపాయల రుణాన్ని అప్పుగా ఇవ్వడానికి కేంద్ర అనుమతి ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంకు నుంచి కలిపి పదిహేను వేల రూపాయలు, హడ్కో నుంచి మరో పదకొండు వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని అమరావతి తొలి దశ పనులను వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు.నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. మోదీ శంకుస్థాపన తర్వాత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మూడేళ్లలో పనులు పూర్తి చేసి అమరావతికి రూపు రేఖలు తీసుకు రావాలన్నలక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ సమయంలో రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ ఖచ్చితంగా మంచి సానుకూల ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థల ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. వాటి ఏర్పాటు కూడా సత్వరం పూర్తయ్యేలా ప్రధాని ప్రకటన ఉండే అవకాశముంటుందని చెబుతున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు... ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారయింది. మే2న సాయంత్రం నాలుగు గంటలకు అమరావతి పునర్మిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. పదిహేను నిమిషాల పాటు రోడ్ షో ఉంటుంది. తర్వాత బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఇందుకోసం సచివాలయం వెనక భారీ వేదికను సిద్ధం చేశారు. మూడు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్ట్ లో అమరావతికి చేరుకుంటారు. అనంతరం 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ ను సందర్శించి సాయంత్రం ఐదు గంటల వరకూ సభలో ప్రసంగించి తిరిగి ఢిల్లీకి బయలుదేరిసుమారు 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు వస్తారని

అంచనా వేస్తున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మంత్రి నారాయణ. %జు 11,జు13,జు% 15 రోడ్లతో పాటు సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికే పోలీస్ శాఖ రోడ్లు పరిశీలించి గుంతలు పూడ్చాలని సూచించింది.. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారు.మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చుమంగళగిరి నుంచి రెండు రోడ్లు. తాడేపల్లి నుంచి ఒకటి,వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లోగా రోడ్లన్ని సరిచేయాలని సీఆర్డీఏ అధికారులకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ స్వల్ప మార్పులు మినహా ప్రధాని మోదీ అమరావతి పర్యటన లో ఎలాంటి చేంజెస్ ఉండవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# కష్టాల్లో బుట్టా...

**కర్నూలు, ఏప్రిల్ 28, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుకకు చెందిన ఖరీదైన ఆస్తులను ఎల్ఐసీ హౌమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వేలం వేస్తోంది. రూ. 310 కోట్ల రూపాయలు రుణం తీసుకుని చెల్లించడం మానేశారు. నెల వాయిదాలు కూడా చెల్లించడం లేదు. దీంతో గతంలోనే ఆమె ఆస్తులను వేలం వేసే ప్రక్రియను ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ ప్రారంభించింది. బంజారాహిల్స్ లో ఉన్న ఐదు వేల గజాల స్థలం, మాదాపూర్ లో ఉన్న బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను వేలానికి పెట్టింది. గతంలో వేలానికి పెట్టినా తర్వాత ఇబ్బందులు వస్తాయని ఎవరూ రాకపోవడంతో వాయిదా పడింది. ఇప్పుడు ఆమె ప్రజాప్రతినిధి కాకపోవడంతో పాటు వైసీపీ కూడా ఏపీలో అధికారంలో లేదు. అందుకే తమకు రావాల్సిన రూ.340 కోట్ల రూపాయలను బంజారాహిల్స్ లోని ఐదు చదరపు గజాలను, మాదాపూర్ లోని బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను అమ్మకానికి పెట్టి రికవరీ చేసుకోవాలని ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నిర్ణయం తీసుకుంది. బుట్టా రేణుక కుటుంబానికి స్కూళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, హెూటళ్లు, కార్ డీలర్ షిప్‌లు ఇలా చాలా వ్యాపారాలు ఉన్నాయి. బుట్టా రేణుక వెట్కఎస్ఆర్‌సీపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో ఆమె వైసీపీ తరపు నుంచి కర్నూలు లోక్ సభకు ఎంపికయ్యారు. అయితే ప్రభుత్వంలోకి టీడీపీ రావడంతో ఆమె చంద్రబాబును కలిశారు. బుట్టా రేణుక భర్త టీడీపీ కండువా కప్పుకున్నారు. బుట్టా రేణుక మాత్రం అనర్హతా వేటు పడుతుందన్న కారణంగా టీడీపీలో చేరలేదు. కొన్ని రోజులకు మళ్లీ టీడీపీకి దూరయ్యారు. ఎన్నికలకు ముందు అధికారికంగా మళ్లీ వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లభించలేదు. ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోనే కొనసాగారు. కానీ ఎలాంటి పదవులు లభించలేదు. 2024 ఎన్నికల్లో కర్నూలు ఎంపీ టిక్కెట్ ను ఆశించారు. అయితే సీఎం జగన్ మాత్రం ఆమెకు ఎమ్మిగనూరు టిక్కెట్ కేటాయించారు. ఎమ్మిగనూరు సిట్టింగ్ ఎమ్మెల్యేకు టిక్కెట్ నిరాకరించి బుట్టా రేణుకకు సీటు కేటాయించారు. అయితే కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీ తుడిచి పెట్టుకుపోయింది.

ఎమ్మిగనూరులోనూ ఓడిపోయింది. ఎన్నికల ప్రచార సభల్లో జగన్ అభ్యర్థులను పరిచయం చేసేటప్పుడు బుట్టా రేణుకను సౌమ్యురాలు.. డబ్బులు కూడా అంతంతమాత్రమే అని పరిచయం చేశారు. అయితే తనకు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని బుట్టా రేణుక యూట్యూబ్ ఇంటర్వ్యూల్లో చెప్పిన వీడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. బుట్టా రేణుకను ట్రోల్ చేశారు. ఆమె ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలోనే ఆస్తుల వేలం ప్రకటన వచ్చింది. తమ ఆస్తుల వేలంపై బుట్టా రేణుక కుటుంబం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. డిఫాల్ట్ అయినందున.. వారు ఆస్తుల్ని అమ్ముకుని రికవరీ చేసుకోవచ్చని వదిలేసినట్లుగా చెబుతున్నారు. బుట్టా రేణుక విజయవంతమైన వ్యాపారవేత్త అని.. రాజకీయాల్లోకి వచ్చి ఆమె నష్టపోయారని ఆమె అనుచరులు అంటున్నారు.

# గంటా వర్సెస్ విష్ణుకుమార్ రాజు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 28, పెన్ పవర్:** విశాఖ సిటీలో కూటమి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటీవల ఫిలింనగర్ క్లబ్ లీజ్ విషయంలో విష్ణుకుమార్ రాజు కలెక్టర్ కు లేఖ రాశారు. అయితే ఆ వ్యవహారం ది భీమిలి నియోజకవర్గం పరిధిలోకి వస్తుందని.. తనకు తెలియకుండా లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్లారని అంటూ విష్ణు కుమార్ పై మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఈ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే సమయంలో మీరు అందుబాటులో లేరని.. గంటా శ్రీనివాస్ కు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు విష్ణు కుమార్. ఓ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఆ సమయంలో గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగాన్ని మీడియా వీడియోలు తీసింది. గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. 2014లో విశాఖ ఫిల్మ్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. సినిమా , సాంస్కృతిక కార్యకలాపాల ప్రభుత్వం నుండి భూమిని లీజుకు తీసుకుంది. ఈ భూమి విలువైన బీచ్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వల్ల, దీనిపై రాజకీయ నాయకులు , వివిధ గ్రూపుల దృష్టి పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో క్లబ్ పాలకవర్గం మారిపోయింది. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారాలు నడిచాయని చెబుతారు. 2024 జూన్‌లో, క్లబ్‌లోని "వైఎస్ఆర్ లాన్స్" అనే పేరును క్లబ్ సభ్యులు తొలగించారు. గత వైసీపీ ప్రభుత్వం క్లబ్‌పై ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యను క్లబ్ సభ్యులు వ్యతిరేకించారు, వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత, ఈ పేరును తొలగించారు.ఈ క్లబ్ లీజు వ్యవహారంలో ఏం జరిగిందో కానీ గంటా శ్రీనివాసరావు మాత్రం.. విష్ణుకుమార్ రాజు జోక్యాన్ని సహించలేదు. ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ క్లబ్ భీమిలి నియోజవర్గంలోకి రావడమే కాదు ఆ క్లబ్ ఏర్పాటులో గంటా శ్రీనివాసరావు కూడా కీలక పాత్ర పోషించారు. విష్ణుకుమార్ రాజు క్షమాపణలు చెప్పినందున .. ఈ వ్యవహారంలో ఇంతటితో సద్దుమణిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు.

# ఏపీలో 9 రకాల స్కూల్స్



**విజయవాడ, ఏప్రిల్ 28, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన 117 జీవో రద్దు చేసి మొత్తం 9 రకాల బడుల విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు.కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-117ను రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా 9 రకాల పాఠశాలలు తీసుకురాబోతుంది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు. ఇప్పటి వరకు ఉన్న 6 రకాల బడులు స్థానంలో మరో మూడు జోడించి 9 రకాల బడుల విధానం అమలు చేయనున్నారుఉన్నత పాఠశాలలో 4 రకాలు, ప్రాథమిక పాఠశాలల్లో 45 మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే తరగతికొక టీచర్‌ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 1-10 తరగతులుంటే బేసిక్, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 900 వరకు ఏర్పాటు చేయనున్నారు.కొన్ని ప్రాథమికోన్నత స్కూల్స్, ఇంటర్మీడియట్‌తో కలిపి హైస్కూల్ ప్లస్‌లుగా కొనసాగిస్తారు. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా 240కి పైగా ప్రాథమికోన్నత బడులను కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయించింది.ముందుగా 5 రకాల బడులను తీసుకురావాలని భావించినప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో మొత్తం 9 రకాలు పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి నూతన బడుల విధానం అమల్లోక రానుంది.

9 రకాల బడులు

అంగన్‌వాడీలను మార్పు చేసి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్- 1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) బడులను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. వీటిని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించనుంది.

ప్రీ ప్రైమరీ-1, 2తో పాటు ఒకటి, రెండో తరగతులు కలిపి ఫౌండేషన్ పాఠశాలలుగా పిలుస్తారు.

పీపీ-1, 2తోపాటు 1-5 తరగతులు ఉండే పాఠశాలలను బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు.

1-5 తరగతుల్లో 45 మందిలోపు పిల్లలుంటే వాటిని బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా పరిగణిస్తారు.

పీపీ-1, 2, ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ ఉండి, 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.

ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగనున్నాయి. 6, 7, 8 తరగతుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొన్నింటిని ఉన్నత పాఠశాలలుగా, మరికొన్నింటిని ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.

6 నుంచి 10 తరగతులు వరకు ఉన్నత పాఠశాలలు ఉంటాయి.

1-10 తరగతులు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పరిగణిస్తారు. జీఓ-117 రద్దుతో 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకొచ్చి వీటికి 1, 2 తరగతులను జోడించారు.

1-10 తరగతులు ఉంటే ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసి, ప్రాథమిక బడుల్లో 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయిస్తారు.

రాష్ట్రంలో మొత్తం 294 హైస్కూల్ ప్లస్‌లు కొనసాగిస్తారు. వీటిల్లో 1-12 లేదా 6-12 తరగతులు ఉంటాయి.

# రాయలసీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు

**తిరుపతి, ఏప్రిల్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమి పార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు. తమ వల్లనే గెలుపు సాధ్యమయిందని నమ్మిన నేతలు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వారికి అన్యాయం చేసి వేరే వారికి, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి ఇక మంచి రోజులేనట నలభై నియోజకవర్గాల్లో... దీంతో రాయలసీమలోని దాదాపు నలభై నియోజకవర్గాల్లో కూటమి నేతలకు మధ్య యుద్ధం నేరుగానే జరుగుతుంది. ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము సీట్లను త్యాగం చేసి కూటమి పార్టీలకు కట్టబెట్టినా వారు కేర్ చేయడం లేదన్న భావన అన్ని పార్టీల్లో నెలకొంది. దీంతో నియోజకవర్గాల్లో కూటమికి కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ఇక ఎమ్మెల్యేలపై కూడా ఏడాది కాలంలోనే వ్యతిరేకత పెరగడం కూడా రాయలసీమలోనే ఎక్కువగా జరుగుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసినా ఇక్కడ మాత్రం నేతలు ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి లేదని అధికార పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. మరోవైపు జగన్ పట్ల సానుభూతి కూడా క్రమంగా పెరుగుతుండటంతో రాయలసీమలో వైసీపీకి కొంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని

## ఎవరి స్థానంలో ఆడించాలో మీరే చెప్పండి.. రూ.10 కోట్ల బౌలర్‌పై పీటర్సన్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫాస్ట్ బౌలర్ నటరాజన్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ లో కూడా ఆడలేదు. ఢిల్లీ ఈ సీజన్ లో 9 మ్యాచ్ లాడినా ఈ తమిళ నాడు పేసర్ కు ఒక్క మ్యాచ్ లో కూడా ప్లేయింగ్ 11 లో అవకాశం ఇవ్వలేదు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో నటరాజన్ ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.10.75 కోట్లకు దక్కించుకుంది. గత సీజన్ లో సన్ రైజర్స్ తరపున ఆడిన నట్టూ.. ఏ ఈ సారి క్యాపిటల్స్ కు వెళ్లడంతో ఆ ఆజట్టు బౌలింగ్ దుర్భేధ్యంగా మారింది అనుకున్నారు. కానీ కట్ చేస్తే అసలు నటరాజన్ ను ఎందుకు కొన్నారో అర్థం కావడం లేదు. తొలి మ్యాచ్ లో పూర్తి ఫిట్ నెస్ సాధించలేదనే కారణంగా తుది జట్టులో స్థానం కల్పించలేదు. ఆ తర్వాత అయినా ఆడతాడనుకుంటే నిరాశే మిగిలింది. అయితే ఆదివారం (ఏప్రిల్ 27) రాయల్ ఛాలెంజర్స్ తో మ్యాచ్ ముగిసిన తర్వాత నటరాజన్ పై ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ కెవిన్ పీటర్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు నటరాజన్ ప్లేయింగ్ 11 లో పనికి రాడంటూ అన్నట్టుగా మాట్లాడాడు. పీటర్సన్ మాట్లాడుతూ.. "నటరాజన్ జట్టు కోసం ఎప్పుడైనా ఆడడానికి సిద్ధమే. కానీ దురదృష్టవ శాత్తు అతను 12 మంది ఆటగాళ్లలో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. నటరాజన్ ను ఎవరి స్థానంలో ఆడించాలో మీరే చెప్పండి". అని పీటర్సన్ అన్నాడు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ మిచెల్ స్టార్క్, చమీర లాంటి ఫారెన్ ఫాస్ట్ బౌలర్లతో పాటు.. టీమిండియా పేసర్ ముకేశ్ చౌదరీ జట్టులో ఉన్నారు. ఢిల్లీ తమ ప్రారంభ మ్యాచ్ ల్లో మోహిత్ శర్మకు ఎక్కువగా అవకాశాలు ఇచ్చింది. అతను పెద్దగా రాణించలేకపోయాడు. దీంతో మోహిత్ స్థానంలో నటరాజన్ కు ఛాన్స్ ఇవ్వకుండా చమీరను తుది జట్టులో తీసుకొచ్చారు. తొలి నాలుగు మ్యాచ్ లు వరుసగా గెలిచిన ఢిల్లీ.. ఆ తర్వాత ఆడిన 5 మ్యాచ్ ల్లో రెండే గెలిచింది. నటరాజన్ లాంటి ఫాస్ట్ బౌలర్ ఢిల్లీ జట్టులో ఉంటే జట్టు బలంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. చమీరాను పక్కన పెట్టి నటరాజన్ కు ఛాన్స్ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## మరోసారి అదే తప్పు రిపీట్.. పంత్ చేసిన పొరపాటుకు జట్టు మొత్తానికి పనిష్‌మెంట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో లక్నో సూపర్ జయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఈ సీజన్ లో రెండో సారి స్లో ఓవర్ రేట్ కు గురయ్యాడు. ఆదివారం (ఏప్రిల్ 27) ముంబై ఇండియన్స్ పై జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు రూ.24 లక్షల రూపాయల ఫైన్ వేశారు. దీంతో ఐపీఎల్ 2025 సీజన్ లో రెండో సారి స్లో ఓవర్ రేట్ ఎదుర్కొన్న కెప్టెన్ గా నిలిచాడు. టాస్ గెలిచి లక్నో ఫీల్డింగ్ తీసుకుంది. దీంతో ముంబై మొదట బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. ముంబై ఇన్నింగ్స్ దాదాపు రెండు గంటల పాటు జరిగింది. ఫీల్డింగ్ లో మార్పులు చేయడానికి పంత్ ఎక్కువగా సమయం తీసుకున్నాడు. రెండో సారి స్లో ఓవర్ రేట్ కావడంతో ఈ సారి కెప్టెన్ తో పాటు లక్నో జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు కూడా ఫైన్ వేశారు. ఇంపాక్ట్ ప్లేయర్ తో సహా జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు టోర్నమెంట్ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. ఒక్కొక్కరికి రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25% ఏది తక్కువైతే అది జరిమానా విధించబడుతుంది. ఈ సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్ష అనుభవించిన కెప్టెన్ల లిస్ట్ లో పంత్ తో పాటు శుభ్‌మాన్ గిల్ (గుజరాత్), అక్షర్ పటేల్ (ఢిల్లీ క్యాపిటల్స్), సంజు సామ్సన్ (రాజస్థాన్ రాయల్స్), రజత్ పాటిదార్ ( రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), రియాన్ పరాగ్ (రాజస్థాన్ రాయల్స్ ), హార్దిక్ పాండ్యా (ముంబై ఇండియన్స్) ఉన్నారు. ఈ సీజన్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్లకు జరిమానా విధించబడదు. అయితే కెప్టెన్లకు డీమెరిట్ పాయింట్లు ఇస్తారు. ఇవి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతాయి. ఈ నిషేధం తీవ్రమైన సందర్భాల్లో మాత్రమే జరుగుతుంది. ఈ మ్యాచ్ లో పంత్ కెప్టెన్సీలోనూ బ్యాటింగ్ లోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. మొదట కెప్టెన్ గా విఫలమైన పంత్.. ఆ తర్వాత బ్యాటింగ్ లో కేవలం 4 పరుగులే చేసి ఔటయ్యాడు. పంత్ నిర్లక్ష్యపు షాట్ కారణంగా లక్నో ఓటమి దిశగా పయనించింది. మ్యాచ్ తర్వాత ఈ లక్నో కెప్టెన్ పై విమర్శలు వస్తున్నాయి. ఆదివారం (ఏప్రిల్ 27) వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో లక్నో సూపర్ జయింట్స్ పై ముంబై ఇండియన్స్ 54 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ లో రికెల్ టన్ (32 బంతుల్లో 58: 6 ఫోర్లు, 4 సిక్సర్లు), సూర్య కుమార్ యాదవ్ (28 బంతుల్లో 54:4 ఫోర్లు, 4 సిక్సర్లు) విధ్వంసకర ఆటతో పాటు బౌలింగ్ లో బుమ్రా విజృంభించి ముంబై విజయంలో కీలక పాత్ర పోషించారు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో161 పరుగులకు ఆలౌటైంది. ప్రస్తుతం లక్నో సూపర్ జయింట్స్ ఈ సీజన్ లో 10 మ్యాచ్ ల్లో 5 విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. వరుసగా రెండు మ్యాచ్ ల్లో ఓడిపోవడం ఆ జట్టును తీవ్ర కలవరానికి గురి చేస్తుంది. మిగిలిన నాలుగు మ్యాచ్ ల్లో గెలిస్తే ప్లే ఆఫ్స్ కు వెళ్తుంది. మూడు మ్యాచ్ లు గెలిస్తే రేస్ లో ఉంటుంది. లక్నో తమ తదుపరి మ్యాచ్‌ను పంజాబ్ కింగ్స్ (మే 4), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మే 9), గుజరాత్ టైటాన్స్ (మే 14) జట్లతో తలపడనుంది.

## టార్గెట్ అదిరింది: ప్లే ఆఫ్స్, టైటిల్ కాదు.. మా ప్రధాన లక్ష్యం అదే




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తిరుగులేకుండా పోతుంది. రజత్ పటిదార్ కెప్టెన్సీలోని ఆర్సీబీ జట్టు ఈ సీజన్ లో కాన్ఫిడెంట్ గా కనిపిస్తుంది. ఆదివారం (ఏప్రిల్ 27) ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో విజయం సాధించడం ద్వారా ఈ సీజన్ లో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. తొలి 7 మ్యాచ్ ల్లో నాలుగు మ్యాచ్ లు గెలిచిన ఆర్సీబీ.. ఆ తర్వాత వరుసగా మూడు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రస్తుతం 10 మ్యాచ్ ల్లో 7 విజయాలు సాధించిన బెంగళూరు జట్టు ప్లే ఆఫ్స్ కు చేరువలో ఉంది. ఈ దశలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ తమ లక్ష్యంపై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆదివారం (ఏప్రిల్ 27) ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ ముగిసిన తర్వాత తమ తదుపరి లక్ష్యం గురించి మాట్లాడాడు. జట్టు ప్రస్తుతం ప్లే ఆఫ్స్ క్వాలిఫికేషన్ గురించి ఆలోచించడం లేదని.. తమ ప్రధాన లక్ష్యమంతా టాప్ 2 పైనే ఉందని చెప్పాడు. పటిదార్ మాటలను బట్టి చూస్తుంటే ఆర్సీబీ జట్టు ఎంత కాన్ఫిడెంట్ గా ఉందో అర్థమవుతుంది. ఈ సీజన్ లో ఆర్సీబీ మరో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా తమ తదుపరి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ తో శనివారం (మే 3) తలబడుతుంది. వీటిలో 3 గెలిచినా టాప్ 2 లో ఎంట్రీ ఇస్తుంది. టాప్ 2 లో ఉన్న జట్లకు ఫైనల్ కు వెళ్లాలంటే రెండు అవకాశాలు ఉంటాయని తెలిసిందే. టాప్-2 లో అర్హత సాధించిన జట్లు మొదట క్వాలిఫయర్ 1 ఆడుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే నేరుగా ఫైనల్ కు వెళు ్తంది. ఒకవేళ ఓడిపోయినా ఇంకో ఛాన్స్ ఉంటుంది. ఎలిమినేటర్ లో ఓడిపోయిన జట్టుతో క్వాలిఫయర్ 2 లో తలపడుతుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ కు చేరుతుంది. ప్రస్తుతం టాప్ 2 లో ఉండడం అంత తేలిక కాదు. బెంగళూరుతో పాటు ముంబై, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టాప్-2 లో చేరే అవకాశం ఉంది. ఆర్సీబీ తమ తదుపరి మ్యాచ్ లు చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జయింట్స్, కోల్ కతా నైట్ రైడర్స్ తో ఆడాల్సి ఉంది.

## రెమ్యూనరేషన్ తో స్పెషల్ సాంగ్స్ మరింత స్పెషల్



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు





శ్రీలీల అద్భుతమైన పోజులు

ఇండియన్ సినిమాలో డ్యాన్స్ నెంబర్లు ఎప్పటినుంచో భాగమైన విషయం తెలిసిందే. అయితే ఈ సాంగ్స్ ను ఎప్పుడైతే హీరోయిన్లు చేయడం మొదలుపెట్టారో అప్పట్నుంచి వాటికి డిమాండ్ బాగా పెరిగిపోయింది. హీరోయిన్లు ట్రాక్ లోకి రావడంతో ఈ సాంగ్స్ ను స్పెషల్ సాంగ్స్ అని పిలుస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ సాంగ్స్ సినిమాల విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒక సినిమాను మించి మరో సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం ఖర్చు పెడుతూ మేకర్స్ ఆ సాంగ్ ను మరింత స్పెషల్ చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ఆ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుని వారితో ఆ స్పెషల్ సాంగ్ ను చేయించి వారికి భారీ రెమ్యూనరేషన్ ను ముట్టజెప్పుతున్నారు. డ్యాన్స్ తో సంబంధం లేకుండా వారి మార్కెట్, క్రేజ్ ను క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో నిర్మాతలు సదరు హీరోయిన్లకు ఎంత అడిగితే అంత ఇస్తూ వస్తున్నారు. నోరా ఫతేహి లాంటి బాలీవుడ్ డ్యాన్సర్లు ఒక్కో సాంగ్ చేయడానికి రూ.2 కోట్లు ఛార్జ్ చేస్తుండగా, సన్నీ లియోన్ కూడా అంతే తీసుకుంటున్నట్టు సమాచారం. కెవ్వు కేక సాంగ్ లో కాలు కదిపిన మలైకా అరోరా ఖాన్ రూ. 50 లక్షల నుంచి రూ.1 వరకు తీసుకుందన్నారు. బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ స్పెషల్ సాంగ్ లో కనిపించాలంటే రూ. 1.5 కోట్లు ఇవ్వాల్సిందే.

కత్రీనా కైఫ్ ఒక్కో సాంగ్ కు రూ. 2 కోట్లు తీసకుంటే, స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అయిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ మాత్రం రూ.3 కోట్లు తీసుకుంటుంది. ఊర్వశీ రౌతెలా కూడా రూ. 3 కోట్లు ఛార్జ్ చేస్తుందని, దబిడి దిబిడి సాంగ్ తర్వాత తన డిమాండ్ ఇంకా పెరిగిందని అంటున్నారు. అయితే ఇప్పుడు ఈ స్పెషల్ సాంగ్స్ చేస్తున్న వారిలో సమంత, తమన్నాటాప్ లో ఉన్నారు.

పుష్ప సినిమాలో స్పెషల్ సాంగ్ అయిన ఊ అంటావా సాంగ్ కు సమంత ఏకంగా హీరోయిన్ రష్మిక కంటే ఎక్కువగా రెమ్యూనరేషన్ తీసుకుంది. రష్మిక పుష్ప కోసం రూ. 2 కోట్లు తీసుకుంటే సమంత మాత్రం ఆ ఒక్క సాంగ్ కోసం రూ.5 కోట్లు తీసుకుందట. ఇక తమన్నా రీసెంట్ టైమ్స్ లో ఐటెం సాంగ్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. స్వింగ్ జర సాంగ్ తో మొదలుపెట్టిన తమన్నా తర్వాత అప్పుడప్పుడు స్పెషల్ సాంగ్స్ లో మెరుస్తూ వచ్చింది. జైలర్ సినిమాలో కావాలయ్యా సాంగ్ తో తన క్రేజ్ ను విపరీతంగా పెంచుకున్న తమన్నా ఆ తర్వాత స్త్రీ2లో కనిపించి అందరినీ మరోసారి అలరించింది. తాజాగా రైడ్2 లో కూడా తమన్నా ఓ స్పెషల్ సాంగ్ చేసింది. ఆ సాంగ్ కోసం మిల్కీ బ్యూటీ ఏకంగా రూ.5 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకుని వార్తల్లోకెక్కింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com